Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered with in 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

విలేఖరులు కావలెను
రాజమండ్రి, చాగల్లు, నిడదవోలు, దేవరపల్లి మండలాలకు విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 9100986584, 9553574250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 192 విశాఖపట్నం, 13 మే 2025 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

# మా పోరాటం ఉగ్రవాదులపైనే..

## పీవోకేలో భారత్ ఆపరేషన్ సక్సెస్

## పాక్ నష్టానికి బాధ్యత వారిదే: రక్షణశాఖ




**దిల్లీ:** 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా మే 7న జరిపిన దాడుల్లో ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులపైనే తమ పోరు అని 'ఆపరేషన్ సిందూర్'పై నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను అధికారులు ప్రదర్శించారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు.

**పీవోకేలో భారత్ చేపట్టి ఆపరేషన్ విజయవంతం: ఏకే భారతి**

"పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేశాం. పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఉగ్రవాదుల శిబిరాలే లక్ష్యంగా మనం యుద్ధం చేశాం. అత్యాధునిక క్షిపణి రక్షక వ్యవస్థలతో పాక్ క్షిపణులు, డ్రోన్‌లను తిప్పికొట్టాం. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశాం. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆకాశ్‌ను ఈ ఆపరేషన్‌లో సమర్థంగా వినియోగించాం. పాకిస్థాన్‌కు చెందిన సామాన్య పౌరులకూ ఎలాంటి నష్టం చేయలేదు. అదే సమయంలో పాకిస్థాన్ వైపు నుంచి దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. చైనా తయారు చేసిన పీఎల్-15 క్షిపణిని నేలకూల్చాం. పాకిస్థాన్‌కు చెందిన అనేక డ్రోన్లు, మిస్సైళ్లను కూల్చివేశాం. ఉగ్రవాదంపై పోరాటంలో పాక్ సైన్యం జోక్యం చేసుకుంటే తిప్పికొట్టాం. కరాచీ సమీపంలోని లక్ష్యాలపైనా దాడులు చేశాం" అని ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు. ...(మిగతా 2లో)

## ముగిసిన భారత్- పాకిస్థాన్ డీజీఎంవోల చర్చలు



దిల్లీ: భారత్- పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఇరు దేశాల 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో)ల చర్చలు ముగిశాయి. హాట్‌లైన్ ద్వారా సోమవారం సాయంత్రం జరిగిన ఈ చర్చల్లో భారత డీజీఎంవో లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, పాకిస్థాన్ డీజీఎంవో మేజర్ జనరల్ కాశిఫ్ చౌదరి పాల్గొన్నారు. వాస్తవానికి మధ్యాహ్నం 12 గంటలకే చర్చలు జరగాల్సి ఉండగా.. సాయంత్రానికి వాయిదా పడ్డాయి. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతల తగ్గింపు, పీవోకే తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్, పాక్ సైన్యం కవ్వింపులు తదితర పరిణామాలతో ఇటీవల ఇరుదేశాల నడుమ ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

# ఎట్టకేలకు ప్రశాంతత!


పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో రహదారి పక్కనున్న రెస్టారెంట్‌లో సందడి

**దిల్లీ :** భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లోని నియంత్రణ రేఖ వెంబడి ప్రశాంత వాతావరణం నెలకొంది. గత రాత్రి ఇక్కడ ఎలాంటి కాల్పుల మోత మోగలేదని, షెల్లింగ్ జరగలేదని భారత సైన్యం వెల్లడిరచింది. పహల్గాం దాడి తర్వాత నుంచి ఎల్‌ఓసీ వద్ద అలజడి నెలకొనగా.. 19 రోజుల తర్వాత నిన్న రాత్రి ప్రశాంతంగా గడిచిందని తెలిపింది. 'ఆపరేషన్ సిందూర్ ' తర్వాత సైనిక ఘర్షణను ఆపేందుకు భారత్-పాకిస్థాన్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. అయితే, కొన్ని గంటలకే పాక్ దాన్ని ఉల్లంఘించి కాల్పులకు పాల్పడిరది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడంతో దాయాది దేశం వెనక్కి తగ్గింది. దీంతో జమ్మూకశ్మీర్‌లోని ఆదివారం రాత్రి ఎలాంటి కాల్పులు జరగలేదని భారత సైన్యం సోమవారం వెల్లడిరచింది. అంతర్జాతీయ సరిహద్దు, ఇతర ప్రాంతాల వెంబడి రాత్రి ప్రశాంతంగా గడిచినట్లు పేర్కొంది. పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఏప్రిల్ 24 నుంచి ...(మిగతా 2లో)



## ఉగ్రవాదాన్ని అణిచివేయాల్సిందే

### అప్పన్న సన్నిధిలో హెూం మంత్రి అనిత

**సింహాచలం, విశాఖ సమాచారం:** పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని అణిచివేయాల్సిందేనని రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఉగ్రవాదంపై భారత చేస్తున్న యుద్ధాన్ని హెూంమంత్రి సమర్ధించారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉందని ఆమె వెల్లడించారు. సోమవారం సింహాచలం దర్శనానికి వచ్చిన మంత్రి విలేకరులతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారత దేశ సార్వభౌమాధికారాన్ని, లౌకిక వాదాన్ని కాపాడుకోవడంతో పాటు కాశ్మీర్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా పోరాటం జరగడాన్ని ఆమె సమర్ధించారు. తాము భారత్ లోనే ఉంటామని కశ్మీర్ ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు. పహల్గామ్ సంఘటనకు ప్రతీకారంగా భారత ప్రభుత్వం చేస్తున్న చర్యలను స్వాగతించాలని పిలుపునిచ్చారు. స్త్రీని శక్తిగా గౌరవించే దేశంలో స్త్రీ ఎదురుగానే కిరాతకానికి పాల్పడ్డ ఉగ్రవాదులను ...(మిగతా 2లో)

## వైద్య రంగంలో నర్సుల సేవలు ప్రశంసనీయం

### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్





**గుంటూరు, విశాఖ సమాచారం :** వైద్య రంగంలో నర్సులు అందిస్తున్న సేవలు అనన్య సామాన్యమని, ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు స్వస్థత కలిగేలా వృత్తికి గౌరవాన్ని తీసుకువస్తున్నారని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొనియాడారు. నిస్వార్ధంగా వారు అందించే సేవలు వెలకట్టలేనివని అన్నారు. నర్సుల చేతి స్పర్శ కూడా రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందని తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులతో సమావేశం అయ్యారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రశంసనీయ సేవలు అందించిన ఎనిమిది మంది స్టాఫ్ నర్సులను సత్కరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ...(మిగతా 2లో)



## ప్రధాని నివాసంలో త్రివిధ దళాల అధిపతుల భేటీ

**దిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ప్రధాని నివాసంలో నిర్వహించిన సమావేశంలో త్రివిధ దళాధిపతులు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పలువురు సైనిక అధికారులు పాల్గొన్నారు. భారత్-పాక్‌లు పరస్పర చర్చల తర్వాత కాల్పుల విరమణ ప్రకటించడం.. ఆ తర్వాత దానిని ఇస్లామాబాద్ ఉల్లంఘించడం మొదల్కైన విషయాల్లో హాట్‌ల్కెన్‌లో భారత్-పాక్ మధ్య కీలక చర్చలు జరగనున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. తాత్కాలిక కాల్పుల విరమణకు ...(మిగతా 2లో)



## టెస్టులకు విరాట్ కోహ్లీ గుడ్‌బై..

రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ క్రికెటర్

-8లో

## బ్రిటన్ వీసా నిబంధనలు కఠినతరం

### భారతీయులపై ప్రభావమెంత?



**లండన్:** వీసా, వలస చట్టాల్లో మార్పులు తీసుకురావాలని బ్రిటన్ ప్రభుత్వం యోచిస్తోంది. యూకేలో వలస కార్మికుల సంఖ్యను తగ్గించుకునే దిశగా ఈ మార్పులు ఉండొచ్చని తెలుస్తోంది. ఈ ప్రతిపాదనలు అమల్లోకి వస్తే.. యూకేలో పనిచేయాలని, అక్కడ శాశ్వత నివాస హెూదా పొందాలని కలలు కనే వలసదారులు, ముఖ్యంగా భారతీయులపై ఈ ప్రభావం పడనుంది. ఈ మార్పులకు సంబంధించి ప్రధాని కీర్ స్టార్మర్ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక శ్వేతపత్రాన్ని ప్రవేశపెట్టనుందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. 2024లో యూకే ప్రభుత్వం విదేశీయులకు 2,10,098 వర్క్ వీసాలను ఇచ్చింది. వాటి జారీకి సంబంధించి 2023తో పోల్చుకుంటే 37 శాతం తగ్గుదల ఉంది. ఈ వర్క్ వీసాలను పొందిన వారిలో భారతీయులే ముందువరుసలో ...(మిగతా 2లో)

## ఏపీ టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లు విడుదల




**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ నెల 19 నుంచి 28వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరిగే ఈ పరీక్షల హాల్ టికెట్లను విద్యార్థులు డౌన్ లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. రెగ్యులర్, ఓపెన్ స్కూల్ సొసైటీ పదో తరగతి విద్యార్థుల హాల్‌టికెట్లు bse.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు తమ వివరాలను ఎంటర్ చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అలాగే, మన మిత్ర ద్వారా వాట్సప్‌లోనూ హాల్‌టికెట్లు పొందొచ్చని అధికారులు సూచించారు.

## సుందరీమణుల సందడి

### తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పేలా 'మిస్ వరల్డ్' కార్యక్రమాలు



**హైదరాబాద్, విశాఖ సమాచారం:** ప్రపంచ సుందరి పోటీల సందర్భంగా తలపెట్టిన కార్యక్రమాలను ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే నిర్వహించనున్నారు. భారత్ - పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం, పోటీదారుల ...(మిగతా 2లో)

2nd pages11.qxd 5/12/2025 7:40 PM Page 2



# విరాట్ కోహ్లీ.. లక్షల మందికి స్ఫూర్తి

## రిటైర్మెంట్‌పై తెలుగు రాష్ట్రాల సీఎంల స్పందన



**హైదరాబాద్:** టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వీడ్కోలు పలకడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి స్పందించారు. ఆయన నాయకత్వ లక్షణాలు లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**అద్భుత అధ్యాయం ముగిసింది: చంద్రబాబు**

టెస్టు క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌తో భారత క్రీడా చరిత్రలో ఓ అద్భుత అధ్యాయం ముగిసిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. క్రికెట్‌లో అతడి అభిరుచి, క్రమశిక్షణ చాలా మందిలో స్ఫూర్తిని నింపాయన్నారు. విరాట్ కోహ్లీ దేశానికే గర్వకారణమని, అతడి తదుపరి ప్రయాణం.. విజయపథంలో సాగాలని ఆకాంక్షించారు.

**విరాట్ పేరు చరిత్రలో నిలిచిపోతుంది: రేవంత్ రెడ్డి**

భారత క్రికెట్ చరిత్రలో 'విరాట్ కోహ్లీ' ఒక గొప్ప పేరుగా నిలిచిపోతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అద్భుతమైన క్రీడా వారసత్వాన్ని కొనసాగించాడని ప్రశంసించారు. అనేక రికార్డులు సృష్టించి, అత్యంత క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. టెస్టు క్రికెట్ నుంచి వైదొలగుతున్నందున.. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.





# 24 గంటలలోపు వినతులపై విచారణ

## అధికారులకు కలెక్టర్ ఆదేశం

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 208 అర్జీలు

**విశాఖపట్నం, విశాఖ సమాచారం:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్" లో వచ్చిన అర్జీలను 24 గంటలలోపు ఓపెన్ చేసి, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కాని విధంగా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన అర్జీదారుల సమస్యలను వింటూ, అర్జీలను స్వీకరిస్తూ, సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, జి వి ఎమ్ సి అడిషనల్ కమిషనర్ వర్మ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి విచ్చేసిన అర్జీదారుడు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందేలా సత్వర, శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడి, సమస్య పూర్వాపరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అధికారులతో సమీక్ష**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రారంభానికి ముందు అధికారులతో జిల్లాకలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ నకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. సీఎంఓ కార్యాలయం, డిప్యూటీ సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపడంలో జిల్లాస్థాయి అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తక్షణమే అర్జీదారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ల్యాండ్ సర్వే, రెవెన్యూ శాఖ, జీవీఎంసీలకు సంబంధించి ఎక్కువగా అర్జీలు వస్తున్నాయని వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు మొత్తం 208 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు చెందినవి 80 ఉండగా, పోలీసు శాఖకు సంబంధించి 19, జీవీఎంసీ సంబంధించి 52 ఉన్నాయి. ఇతర విభాగాలకు సంబంధించి 57 వినతులు వచ్చాయి. వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్నారు

# ఉగ్రవాదాన్ని అణిచివేయాల్సిందే



(మొదటి పేజీ తరువాయి)

అంతమొందించాల్సిందేన్నారు. పాకిస్థానం కవ్వింపు చర్యలను తిప్పికొట్టడంలో భారత దళాలు చేస్తున్న ఎదురు దాడిని ఆమె ప్రశంసించారు. సైనిక నిధికి తాను ఒక నెల జీతాన్ని అందజేస్తున్నట్టు ప్రకటించారు. అంతకు ముందు హోరీం మంత్రి సింహాద్రి అప్పన్న దర్శనం చేసుకున్నారు. అర్చక పెద్దలతో కలిసి ఈఓ సుజాత మంత్రికి స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని అంతరాలయంలో అర్చన చేయించుకున్నారు. బేడా మండపంలో అర్చకులు ఆశీర్వాదం చేశారు. స్వామివారి చిత్ర పటం, చందనం ప్రసాదాలను ఈఓ మంత్రికి అందజేసారు.

# వైద్య రంగంలో నర్సుల సేవలు ప్రశంసనీయం

(మొదటి పేజీ తరువాయి)

"విధి నిర్వహణలో ఎంతో మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న నర్సుల సేవలను ఎవరూ మరచిపోరు. మీరు పడే శ్రమ, కష్టం నాకు తెలుసు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా మీరు విధులు నిర్వర్తించిన విధానం మరువలేం. ఇటీవల సింగపూర్ లో నా కుమారుడు మార్క్ శంకర్ ప్రమాదానికి గురైనప్పుడు ఆసుపత్రిలో ఉన్న సమయంలో అక్కడ నర్సులు చేసిన సేవలు చూసినప్పుడు మరోసారి మీ కష్టం గుర్తుకువచ్చింది. మిమ్మల్ని కలసి మీరు అందించే సేవలు మరచిపోలేనివి అని చెప్పి కృతజ్ఞతలు చెప్పాలనుకున్నాను. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మిమ్మల్ని కలిసే అవకాశం రావడం ఆనందాన్నిచ్చింది. నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్తామ"ని తెలిపారు.

# పాక్‌ను దెబ్బతీసిన వీడియో షేర్ చేసిన ఆర్మీ



ఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర్' తో గగనతలంలో శత్రువును దెబ్బకొట్టామంటూ భారతసైన్యం ఒక వీడియోను షేర్ చేసింది. పాకిస్థాన్‌కు చెందిన మిరాజ్ ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్లు అందులో పేర్కొంది. మిరాజ్ శకలాలు వీడియోలో కనిపించాయి. పాకిస్థాన్ డ్రోన్ దాడుల తర్వాత భారత ప్రభుత్వం తీసుకున్న ప్రతీకార చర్యలను వెల్లడించింది. పాక్ స్థావరాలు, ఎయిర్‌క్రాఫ్ట్‌లను ధ్వంసం చేసిన తీరును ఆర్మీ వివరించింది. ఆపరేషన్ సిందూర్‌పై త్రివిధ దళాల అధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేసి, దాయాది ఆటలు సాగనివ్వలేదని చెప్పారు. ఉగ్రవాదంపై పోరాటంలో పాక్‌సైన్యం జోక్యం చేసుకుంటే తిప్పికొట్టామని వెల్లడించారు.

# ప్రధాని నివాసంలో త్రివిధ దళాల అధిపతుల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించిన కొన్ని గంటల్లోనే పాక్ మళ్లీ దాడులకు తెగబడటం.. అనంతర పరిణామాలపై త్రివిధ దళాలతో ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం భారత్–పాకిస్థాన్ సరిహద్దుల్లోని నియంత్రణ రేఖ వెంబడి ప్రశాంత వాతావరణం నెలకొంది.

# భారత జర్నలిస్టులకు పాక్ గూఢచారుల వల



**దిల్లీ:** భారత్–పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ఇరుదేశాలు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో పాక్ గూఢచారులు మాత్రం భారత రహస్యాలను తెలుసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తమకు తాము భారత్ రక్షణ శాఖ అధికారులుగా పేర్కొంటూ జర్నలిస్ట్‌లకు (డిఫెన్స్) ఫోన్ చేసి 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి సైనిక అధికారులు చేసే బ్రీఫింగ్, పాక్ విషయంలో చేసే ప్రణాళికలు మొదలైన సమాచారాన్ని సేకరిస్తున్నారని భారత నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ దాడిలో భారత్‌లోని ఏయే ప్రాంతాల్లో ఎంత నష్టం జరిగిందనే విషయాలపై కూడా వారు ఆరా తీస్తున్నట్లు వెల్లడించాయి. ఇతర జర్నలిస్టులు, పలువురు పౌరులకు కూడా గూఢచారుల నుంచి ఫోన్‌కాల్స్ వస్తున్నట్లు సమాచారం. ఈ కాల్స్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ నుంచి వస్తున్నట్లు చూపిస్తున్నాయని.. కానీ, భారత అధికారులెవరూ అటువంటి కాల్స్ చేయరని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. అటువంటి కాల్స్ వస్తే ఆన్సర్ చేయొద్దని.. తమకు సమాచారం ఇవ్వాలని సూచించాయి. ప్రస్తుతం భారత్–పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం ఇరుదేశాల 'సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్' (డీజీఎంవో)ల మధ్య హాట్‌లైన్‌లో చర్చలు నిర్వహించారు.

# నేడు జెడ్పీ స్థాయి సంఘ సమావేశాలు

## జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి

**విశాఖపట్టణం, విశాఖ సమాచారం:** జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అధ్యక్షతన మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ ఛైర్పర్సన్ జె. సుభద్ర అధ్యక్షతన ఆమె ఛాంబర్ సమీపంలోని వి.సి.హాలులో, జడ్పీ సమావేశ మందిరంలో ఒకటి నుంచి ఏడు వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు వేర్వేరుగా ఉదయం 10.00 నుంచి 12.00 గంటల వరకు జరుగుతాయని పేర్కొన్నారు. 2, 5వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 10.00 గంటలకు, 3, 4వ స్థాయీ సంఘ సమావేశాలు 11.00 గంటలకు, 1, 6, 7వ స్థాయీ సంఘ సమావేశాలు ఉదయం 12.00 గంటలకు జరుగుతాయని వివరించారు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, ఎంపీపీలు, సంబంధించిన ప్రగతి నివేదికతో అధికారులు సమావేశాలకు హాజరుకావాలని కోరారు.

# ఎట్టకేలకు ప్రశాంతత!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి రోజూ పాక్ కాల్పులకు తెగబడిన సంగతి తెలిసిందే. ఇక, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత.. పౌర నివాసాలే లక్ష్యంగా దాయాది సైన్యం మోర్టార్ షెల్స్‌తో దాడులకు దిగింది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ఘర్షణలు తీవ్రస్థాయికి చేరడంతో భద్రతా దళాలు సరిహద్దు ప్రాంతాల నుంచి పౌరులను ఖాళీ చేయించారు. దీంతో గత కొద్ది రోజులుగా వారు సురక్షిత ప్రాంతాల్లోనే తలదాచుకుంటున్నారు. అయితే, ఇప్పుడే స్వస్థలాలకు వెళ్లొద్దని సరిహద్దు గ్రామప్రజలను జమ్మూకశ్మీర్ యంత్రాంగం హెచ్చరించింది. పేలని షెల్స్ ఇంకా ఉంటాయని, వాటిని గుర్తించాల్సి ఉందని పేర్కొంది. ఇక, పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న ఇతర రాష్ట్రాల్లోనూ నిన్న రాత్రి పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చాయి. డ్రోన్లు, కాల్పులు, బాంబు దాడులు జరగలేదు. అయినప్పటికీ భద్రతా బలగాలు పూర్తిస్థాయి అప్రమత్తతతో ఉన్నాయి.

**సరిహద్దు రాష్ట్రాల్లో సాధారణ పరిస్థితి**

చండీగఢ్/ఫిరోజ్‌పుర్/శ్రీనగర్: కాల్పుల మోత మోగిన సరిహద్దు ప్రాంతాల్లో ప్రస్తుతం ప్రశాంతత కొనసాగుతోంది. కాల్పుల విరమణ జరిగినా శనివారం రాత్రి డ్రోన్లు, పేలుళ్లు, సైరన్ల మోతతో దద్దరిల్లిన జమ్ముకశ్మీర్‌లోని శ్రీనగర్‌లో బ్లాక్ అవుట్ ఎత్తివేశారు. జమ్మూ నగరంలోనూ పరిస్థితి సాధారణంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి తర్వాత పాక్ నుంచి డ్రోన్లు, కాల్పులు, బాంబు దాడులు నమోదు కాలేదు. అఖ్నూర్, రాజౌరి, పూంచ్ జిల్లాల్లోనూ పరిస్థితి సాధారణంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి తర్వాత డ్రోన్లు, కాల్పులు, బాంబు దాడులు జరగలేదు. భద్రతా బలగాలు మాత్రం పూర్తిస్థాయి అప్రమత్తతతో ఉన్నాయి. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న పంజాబ్‌లోని పఠాన్‌కోట్, ఫిరోజ్‌పూర్, అమృత్‌సర్‌లోనూ పరిస్థితి సాధారణంగానే ఉన్నట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి తర్వాత నుంచి డ్రోన్లు, కాల్పులు, బాంబు దాడులు జరగలేదు. కాల్పుల విరమణకు అంగీకరించిన పాక్ గంటల్లోనే డ్రోన్లు పంపడం వల్ల రాత్రి అమృత్‌సర్‌లో బ్లాక్‌అవుట్ అమలు చేశారు. ఆదివారం ఉదయం ఎత్తివేశారు. అనుమానం ఉన్న వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. పాక్‌తో విస్తృత సరిహద్దు ఉన్న రాజస్థాన్ జిల్లాల్లోనూ ప్రస్తుతం పరిస్థితి సాధారణంగానే ఉంది. జైసల్మేర్ నగరంలో ఎలాంటి కాల్పులు, సైరన్ల మోతలు వినిపించడంలేదు. అయితే ముందు జాగ్రత్తగా సరిహద్దు ప్రాంతాల్లో అధికారులు బ్లాక్‌అవుట్ విధించారు. కాగా, స్వస్థలాలకు అప్పుడే వెళ్లొద్దని పాకిస్థాన్ షెల్లింగ్ కారణంగా సురక్షిత ప్రాంతాల్లో ఉన్న సరిహద్దు గ్రామప్రజలను జమ్మూకశ్మీర్ యంత్రాంగం హెచ్చరించింది. పేలని షెల్స్ ఇంకా ఉంటాయని, వాటిని గుర్తించాల్సి ఉందని పేర్కొంది.

# బ్రిటన్ వీసా నిబంధనలు కఠినతరం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. 2024లో జూన్‌తో ముగిసే 12 నెలల కాలానికి భారతీయులు 1,16,000 వీసాలు పొంది, పని నిమిత్తం యూకే వెళ్లారు. 2023లో సంఖ్య 1,27,000గా ఉంది. భారతీయులకు ఎక్కువగా వైద్యం, ఐటీ, ఇంజినీరింగ్, విద్య, ఆతిథ్యం, కేటరింగ్, ట్రేడ్ సెక్టార్‌లలో పనిచేసేందుకు వీసాలు లభిస్తున్నాయి. ప్రజల నుంచి వినిపిస్తోన్న ఆందోళన, వలసలకు వ్యతిరేకంగా గళాన్ని వినిపిస్తోన్న రిఫార్మ్ యూకేకు పెరుగుతోన్న ప్రజాదరణ వంటి అంశాలు.. వీసా, వలస చట్టాల్లో మార్పులపై స్టార్మర్ ప్రభుత్వం ప్రధానంగా దృష్టిసారించేందుకు కారణమవుతున్నాయి. కొత్త నిబంధనలు అమల్లోకి వస్తే.. ఇమిగ్రేషన్ వ్యవస్థపై ప్రభుత్వ నియంత్రణ బలోపేతం అవుతుందని ప్రధాని వెల్లడించారు. తమ దేశానికి అర్థవంతమైన సహకారం అందించేవారికి మాత్రమే దేశంలో ఉండేందుకు అనుమతి ఉంటుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదిత మార్పుల ప్రకారం.. స్కిల్డ్ వర్కర్ వీసా దరఖాస్తుదారులు కనీసం యూనివర్సిటీ డిగ్రీ కలిగిఉండాలి. యూకేకు వచ్చే వ్యక్తులు సరైన అర్హత కలిగిఉన్నారని నిర్ధరించుకోవడం దీని లక్ష్యం. అలాగే ఆంగ్ల భాషాపరమైన నియమాలను కూడా పటిష్టం చేయనున్నారు. వీసా హోల్డర్‌పై ఆధారపడిన వారు ప్రాథమికస్థాయి ఆంగ్ల భాషా నైపుణ్యాలు కలిగిఉండాలి. పర్మినెంట్ రెసిడెన్సీ రూల్స్ కూడా మారనున్నాయి. అక్కడ స్థిరనివాస హోదా పొందాలనుకునే విదేశీ కార్మికులు.. 10 సంవత్సరాలు ఆ దేశంలోనే నివశించాల్సి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం అది ఐదు సంవత్సరాలే కావడం గమనార్హం.

# అంగరంగ వైభవంగా మోదకొండమ్మ జాతర



**పాడేరు,(విశాఖ సమాచారం):** ఈనెల 11, 12, 13వ తేదీలలో జరగనున్న శ్రీ మోదకొండమ్మ జాతర ఆదివారం అంగరంగ వైభోగంగా ప్రారంభమైంది. ఉదయం 6 గంటలకే దేవాలయానికి చేరుకున్న జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, శాసనసభ్యుడు , ఆలయ కమిటీ అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, తదితరులు ఆలయం నుండి శతకం పట్టు వరకు అమ్మవారి విగ్రహాన్ని, పాదాలను, ఘటాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అక్కడ ఏర్పాటుచేసిన అత్తవారి ఇంటిదగ్గర మూడు రోజులపాటు అమ్మవారు పూజలు అందు కుంటారు. సాయంత్రం, పాడేరు, చింతూరు, రంపచోడవరం ఐటిడిఏలకు చెందిన దింసా, కొమ్ము డాన్స్, తదితర కళారూపాలు, ఆయా ఐటీడీఏలకు చెందిన విద్యార్థుల కళారూపాలు తదితర అంశాలతో పాడేరు ఐటీడీఏ నుండి మాదకొండమ్మ అమ్మవారి దేవాలయం వరకు కార్నివాల్ నిర్వహించారు.అనంతరం జూనియర్ కళాశాల మైదానం వద్ద ఏర్పాటుచేసిన ప్రభుత్వ స్టాల్స్ ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు,సబ్ కలెక్టర్, మాజీ శాసనసభ్యులు ప్రారంభించారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఛాయాచిత్ర ప్రదర్శన పలువురుని ఆకట్టుకుంది.

# సుందరీమణుల సందడి

(మొదటి పేజీ తరువాయి)

భద్రత నేపథ్యంలో కొన్ని కార్యక్రమాల నిర్వహణపై నిర్వాహకులు తొలుత సందిగ్ధంలో పడ్డారు. ముఖ్యంగా చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్, అనంతరం పాత నగరంలోని చౌమొహల్లా ప్యాలెస్‌లో స్వాగత విందు కార్యక్రమాలు రద్దు చేసే అంశాన్ని పరిశీలించారు. కానీ ఇప్పుడు వాటిని యథావిధిగా నిర్వహించాలని నిర్ణయించారు. సరిహద్దులో ఉద్రిక్తతలు కొంత తగ్గిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం ఈ కార్యక్రమాలను యథావిధిగా నిర్వహించనున్నారు. స్వాగత విందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు సినీ, క్రీడారంగ ప్రముఖులు పాల్గొనే అవకాశం ఉంది. ఇక సోమవారం సాయంత్రం పోటీదారులు, విదేశీ ప్రతినిధులు నాగార్జున సాగర్ సమీపంలోని బుద్ధవనంలో పర్యటించారు. బుద్ధ జయంతి సందర్భంగా అక్కడ జరిగే కార్యక్రమాన్ని వారు ప్రత్యక్షంగా వీక్షించారు. అక్కడే రాత్రి విందు అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరారు. వారి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసింది.

# మా పోరాటం ఉగ్రవాదులపైనే..

(మొదటి పేజీ తరువాయి)

దాడులను తిప్పికొట్టాం.. వైస్ అడ్మిరల్ ప్రమోద్ భారత్ వైపు గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామన్నారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని చెప్పారు. డ్రోన్లు, హైస్పీడ్ మిసైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు పేర్కొన్నారు. "వందల కి.మీ దూరంలో ఉన్న శత్రుసేనల విమానాలను దగ్గరకు రాకుండా అడ్డుకున్నాం. త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయి. మన స్వదేశీ ప్రతిస్పందన దాడి వ్యవస్థ చాలా బలమైంది. సైన్యానికి అండగా నిలిచిన 140 కోట్ల మంది ప్రజలకు ధన్యవాదాలు. ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు సైన్యం సర్వసన్నద్ధంగా ఉంది" అని వైస్ అడ్మిరల్ ప్రమోద్ స్పష్టం చేశారు.

2nd pages11.qxd 5/12/2025 7:40 PM Page 3



## లాలం సూరిబాబు వర్ధంతి సందర్భంగా రక్తదానం

### సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):-** మున్సిపాలిటీ లోని 1వ వార్డులో టిడిపి సీనియర్ నాయకుడు స్వర్గీయ లాలం సూరిబాబు మొదటి వర్ధంతిని పురస్కరించుకొని, 1వ మరియు 2వ వార్డుల తెలుగుదేశం పార్టీ వార్డ్ ఇంచార్జ్‌గానూ, తెలుగు యువత అధ్యక్షుడిగానూ సేవలందిస్తున్న లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, "పుట్టినరోజులు, మరియు ఇతర కార్యక్రమాలకు అనవసర ఖర్చులు చేయకుండా, ఇటువంటి సమాజపరమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశముంటుంది. ఇది ప్రతి ఒక్కరికి ఉన్న బాధ్యత" అని తెలిపారు. లాలం మురళీకృష్ణ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించిందని, ఒకే వార్డులో 80 మంది యువకులు పాల్గొనడం అభినందనీయమని సభాపతి కొనియాడారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం



కురుపాం గ్రామీణం: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని నీలకంఠాపురం ఎస్సై నీలకంఠరావు యువతకు సూచించారు. సోమవారం కురుపాం మండలం లంకాజోడు కూడలి వద్ద వాహన తనిఖీలు నిర్వహించి, వాహనచోదకులకు రహదారి భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అనంతరం గంజాయి, డ్రగ్స్, మద్యం, మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సాయి భక్తురాలి ఆశీస్సులు తీసుకున్న వంశీ చక్రధర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాఖలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో గుంటూరు కు చెందిన సాయి భక్తురాలు కామినేని వెంకట పద్మావతిని విశాఖ సమాచారమ్ దినపత్రిక సీఈవో వంశీ చక్రధర్, లోకేష్ డా.పివి రామ్‌లు. మర్యాద పూర్వకంగా కలిసారు. ఈమె చాలా కాలంగా సాయి భగవానుని యొక్క పారాయణం చేస్తూ , ఎంతోమంది అంది విద్యార్థులను ప్రతీ సంవత్సరం షిర్డీడీ సుకొని వెళ్ళుతుంటారు.

## ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకపోతే రూ.15 లక్షల జరిమానా

### ఉన్నత విద్య పర్యవేక్షణ కమిషన్ హెచ్చరిక

**అమరావతి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రంలో నిబంధనలు ఉల్లంఘించే ప్రైవేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ హెచ్చరించింది. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వటం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి సంస్థలకు రూ.15 లక్షల జరిమానా విధిస్తామని కమిషన్ హెచ్చరించింది .కోర్సు పూర్తయినా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజలు అధికంగా వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందాయి. ఇవి విద్యార్థుల చదువులు, ఉద్యోగావకాశాలను దెబ్బతీస్తాయి. ఇలాంటి సంస్థలకు జరిమానా, గుర్తింపు రద్దుచేసేందుకు విశ్వవిద్యాలయానికి సిఫార్సు చేస్తామన్న కమిషన్. రూల్స్ ప్రకారం ఒరిజినల్ సర్టిఫికెట్లను విద్యాసంస్థలు తీసుకోకూడదు. విద్యార్థులకు సమస్యలు ఉంటే 87126 27318, 08645-274445 ఫోన్ నంబర్ల లో ఫిర్యాదు చేయవచ్చు.

## ఆశ వర్కర్ పై చేయి చేసుకున్న స్టాఫ్ నర్సు సస్పెండ్ చేయాలి

### ఆశా యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.సత్యవతి




**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** ఆశ వర్కర్ పై చేయి చేసుకున్న ఎన్టీఆర్ ఆసుపత్రి స్టాఫ్ నర్స్ ను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ రాష్ట్ర ఆశ యూనియన్ ప్రధాన కార్యదర్శి వజ్రపు సత్యవతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆశ యూనియన్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వజ్రపు సత్యవతి మాట్లాడుతూ కసింకోట పిహెచ్సి ఆశ వర్కర్ మాధవి నైటు డెలివరీ కేసును అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది అన్నారు. అక్కడ డ్యూటీలో ఉన్న స్టాఫ్ నర్స్ సరళ కేసు పొజిషన్ ఎలా ఉందో చూసి చెప్పమని ఆశాకు చెప్పి స్టాఫ్ నర్స్ సరళ రూమ్ లోకి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఆమె వెళ్లిన పది నిమిషాలకే బెడ్ పై ఉంచిన గర్భిణీ స్త్రీ డెలివరీ అయింది. దీంతో బెడ్ పై డెలివరీ అయ్యిందని ఆశ మాధవి స్టాఫ్ నర్స్ సరళకు తెలియపరచగా పుషింగ్ చేయించే సావు అందువల్లనే మంచం మీద డెలివరీ అ యిందని నాకు ముందుగా ఎందుకు చెప్ప లేదని స్టాఫ్ నర్స్ సరళ ఆశ వర్కర్ మాధవి పై చేయి చేసుకుంది అన్నారు. రాత్రి, పగలు అన్న తేడా లేకున్నా కష్టపడుతున్న తమను చిన్నచూపు చూస్తూ, తమపై చేయి చేసుకోవడం పట్ల జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలోనూ, అన్ని పీహెచ్సీ ల వద్ద ఆశాలు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆమె తెలిపారు. మాతా శిశు మరణాలు తగ్గడానికి మేము చేస్తున్న సేవలే కారణమని ఆమె తెలిపారు. దీనివలన ఆశలకు అంతర్జాతీయ గుర్తింపు కూడా రావడం జరిగిందన్నారు. అటువంటి ఆశ వర్కర్లపై ఒక స్టాఫ్ నర్స్ చేయి చేసుకోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డెలివరీకి ఆసుపత్రికి తీసుకెళ్లిన దగ్గర నుంచి ఎన్ని రోజులైనా అక్కడే పడిగాపులు కాస్తూ, తిండి తిప్పలా లేకుండా గర్భిణీ స్త్రీ డెలివరీ అయ్యేంతవరకు అక్కడ సేవలు అందిస్తున్న ఆశాల పట్ల దురుసుగా ప్రవర్తించడం చాలా దురదృష్టకరమన్నారు. గత 13 ఏళ్లగా ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా సేవలు అందించిన పరిస్థితి మాదని ఆమె తెలిపారు. తక్షణమే స్టాఫ్ నర్స్ సరళన సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ సస్పెండ్ చేసేంతవరకు చేసేంతవరకు తమ ఉద్యమం ఆగదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ లీడర్ బి. నూక రత్నం, వై.లక్ష్మి, పలువురు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ రోజు వారి వేతన కూలి 350 రూపాయలు చెల్లించాలి

### ఉపాధి హామీ కూలీలు నిరసన ధర్నా



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** ఉపాధి హామీ రోజు వారి వేతన కూలి 307 రూపాయలు చెల్లించాలంటూ ఎంపిడిఓ కార్యాలయం వద్ద సోమవారం ఉపాధి శ్రామికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండలంలో చీమలపాడు పంచాయతీ ఉపాధి హామీ గిరిజనులు తట్టా, బుట్టలతో ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు కూలీలు తమకు 100, 150 రూపాయలు మాత్రమే రోజువారి కూలి వస్తుందని, ప్రభుత్వం నిర్దేశించిన 307 రూపాయలు వేతన కూలీని చెల్లించలేదంటూ ఉపాధి శ్రామికులు ఆందోళన చేపట్టారు. దీనికి స్పందించిన ఎంపీడీవో వెంకన్నబాబు, ఏపీవో చిన్నారావు దీనిపై తక్షణమే విచారణ చేపట్టి పనికి తగ్గ వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ క్యూబిక్ మీటర్ రేటు ప్రకారం రోజువారి వేతన కూలి 307 రూపాయలు వచ్చే విధంగా కొలతల ప్రకారం పని ప్రదేశంలో పని ఉన్నట్టయితే తప్పనిసరిగా ఉపాధి శ్రామికులకు ఆ సొమ్మును ఇప్పించడం జరుగుతుందని, పని ప్రదేశంలో 307 రూపాయలు పని ఉండగా 150 రూపాయలు ఇచ్చినట్లయితే అటువంటి సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎంపీడీవో వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీవో చిన్నారావు ,పలువురు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆక్రమిత నగరపాలక ఆస్తులు స్వాధీనం షురూ



**మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ):-** కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్టణంలోని నగరపాలక ఆస్తులు, ఖాళీ స్థలాల అక్రమణలను సంరక్షించే భాగంగా స్థానిక గొడుగుపేట లోని రామరాజు థియేటర్ సమీపంలో ఆక్రమించుకున్న 229 గజాల అత్యంత విలువైన స్థలాన్ని స్వాదీనం చేసుకోవటం పట్ల నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇంకా నగరంలో అనేక స్థలాలు బాధ బాబులు ఆక్రమించి పక్కా భవనాలు నిర్మాణం, కొన్ని స్థలాలు అమ్మి సొమ్ము చేసుకోవటం జరినా ఇంతవరకు పట్టించుకున్న నాదుడే లేరని వాపోతున్నారు.

ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం శుభారంభం చేసిన ఈ కబ్జా భూముల స్వాదీనాన్ని కొనసాగించి సుప్రీం కోర్ట్ తీర్పు కి వ్యతిరేకంగా అమ్మిన లేదా ఆక్రమించుకున్న పార్కులు, నగరపాలక సంస్థ విలువైన స్థలాలు, బందెలదొడ్లు, అగ్నిప్రమాదంకోసం నీటినిల్వ కు వుండే షుమారు 15 వరకు భారీ నూతులు కూడా గుర్తించి పేద, పెద్ద అనే తారతమ్యం లేకుండా స్వాదీనం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అలాగే ఈ మధ్య ఆక్రమణలు కూల్చేసి నగర ప్రజలకు ట్రాఫిక్ బాధలు తగ్గించినా.. తిరిగి అదే చోట చిన్నగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారుసని, మెల్లగా యధాప్రకారం నిర్మాణాలు మొదలెట్టే అవకాశం ఉన్నందున వాటిపై ఎప్పటికప్పుడు ఆరాతీసి నిరోధించేందుకు ఒక బృందాన్ని నియమించి వారినే భాధ్యులను చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

## అర్ధరాత్రి దాటాక ఆకస్మిక తనిఖీలు



**విజయనగరం:** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాలతో డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు 'కార్డన్ అండ్ సెర్చ్' నిర్వహించారు. నగర శివారు వైఎస్ఆర్ నగర్‌లో ఆదివారం వేకువజామున జల్లెడ పట్టారు. 12 మంది సీఐలు, 32 మంది ఎస్ఐలు, 400 మంది సిబ్బంది కాలనీ మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. సరిగ్గా మూడు గంటలు దాటాక పోలీసుల బూట్ల చప్పుళ్లతో కాలనీ మొత్తం దద్దరిల్లిపోయింది. ఇంటింటికీ వెళ్లి ఎవరున్నారు? ఏం చేస్తుంటారు? వాడే వాహనాలు ఏమిటి? ఇలా ఆరా తీశారు. ప్రతి ఒక్కరి ఆధార్ నంబరు, ఇంటి నంబరు రాసుకొని వేలిముద్రలు సేకరించారు. సరైన పత్రాలు లేని 75 వాహనాలను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనుమానాస్పదంగా కనిపించిన కె.సురేష్‌ను అదుపులోకి తీసుకొని, అతని వద్ద 25 చరవాణులు, 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. 'ప్రజల రక్షణ, అక్రమ రవాణా నియంత్రణ లక్ష్యంగా కాలనీలోని 3,070 ఇళ్లల్లో ఆకస్మికంగా సోదాలు జరిపాం. పట్టణం విస్తరించడం, ఇతర ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చి పట్టణ శివారు ప్రాంతాల్లో నివాసం ఏర్పాటు చేసుకోవడంతో అసాంఘిక కార్యకలాపాలు జరిగేందుకు అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో తనిఖీలు చేపట్టాం.' అని ఎస్పీ అన్నారు. సీఐలు టి.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాస్, బి.లక్ష్మణరావు, సూరి నాయుడు, దుర్గాప్రసాద్, రామకృష్ణ, లలిత పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ నిర్మాణానికి ఏర్పాట్లు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మాడుగుల మండల కేంద్రంలో అన్నా క్యాంటీన్ నిర్మాణానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం మాడుగులలో స్థానిక సంత బయలు ప్రాంతంలో ప్రభుత్వం స్థలం అన్నా క్యాంటీన్ నిర్మాణానికి మండల విస్తరణ అధికారి కొంకి అప్పారావు ఆధ్వర్యంలో భవన నిర్మాణం కొర కు అధికారులతో పరిశీలించడం జరిగిందని మాడుగుల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రంజిత్ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల పంచాయతీ కార్యదర్శి కే మూర్తి బాబు, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, సర్పంచ్ ఎడ్ల కళావతి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మాడుగులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరైనట్లు ఎమ్మెల్యే బండారు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో మంజూరైన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థల పరిశీలన, వసతి మరియు కోర్సులో విషయమై సంబంధిత అధికారులతో చర్చించినట్లు మాడుగుల శాసనసభ్యుడు బండారు సత్యనారాయణమూర్తి ప్రకటన ద్వారా తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల అధికారులు మరియు మండల నాయకులతో చర్చించామని త్వరలోనే మాడుగులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల తెలుగుదేశం అధ్యక్షుడు అద్దిపల్లి జగ్గారావు, క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్, జెర్రిపోతుల సూర్యనారాయణ, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళీ టైల్స్, మార్బుల్స్, గ్రానైట్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):-** పాయకరావుపేట-తుని శ్రీ భద్రకాళీ టైల్స్, మార్బుల్స్, గ్రానైట్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం జరిగింది. యూనియన్ సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులుగా వెలగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా దాసరి విజయ్, సెక్రటరీగా వొలమాల రాంబాబు, జాయింట్ సెక్రటరీగా సిద్ధాన సతీష్ , కోశాధికారిగా గర్లంక శివ, కార్యవర్గ సభ్యులుగా సాధు దుర్గాప్రసాద్, విశ్వనాధుల ప్రకాష్ , చందక మణి లోవకృష్ణ , పొన్నగంటి సూర్య కిరణ్ (నాని), గుళ్ల నాగి రమణ ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు.

## చెరువులో స్నానానికి వెళ్లి యువకుడు మృతి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** ప్రమాదవశాత్తు జరిగిన నీటి ప్రమాదంలో యువకుడు మరణించినట్లు రావికమతం ఎస్ఐ రఘువర్మ తెలిపారు. వివరాలు ప్రకారం మండలంలో అర్జపురం పంచాయతీ శివారు కొట్నాబిల్లి కి చెందిన ఆసరి జగదీష్ అనే యువకుడు 26 శనివారం ఉదయం మిత్రులతో కలిసి గ్రామ సమీపంలో గల వీరభద్ర క్వారీ వద్ద ఉన్న చెరువులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయి మరణించినట్లు ఎస్సై రఘు వర్మ తెలిపారు. దీనిపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## తహశీల్దారు ఆనందరావుకు శుభాకాంక్షలు తెలిపిన గారా కృష్ణ ప్రసాద్



**పాయకరావుపేట, (విశాఖ సమాచారమ్):-** పాయకరావుపేట తహశీల్దారుగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన గారా ఆనందరావుకు సోమవారం శ్రీరాంపురం గ్రామ పంచాయితీ సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఆనందరావును మర్యాదపూర్వకంగా కలసిన కృష్ణ ప్రసాద్ ఆయనకు పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా సర్పంచ్ కృష్ణ ప్రసాద్ తోపాటూ సిపిఐ (ఎం) పార్టీ పాయకరావుపేట మండల నాయకులు బత్తిన నాగేశ్వరరావు తహశీల్దారు గారా ఆనందరావుకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

## పుస్తక ప్రియులకు జ్ఞాన పోస్ట్



**దేవీచౌక్ (రాజమహేంద్రవరం):** విద్యార్థులు, పుస్తక ప్రియుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తపాలా శాఖ జ్ఞాన పోస్ట్ అనే కొత్త సేవను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ద్వారా పుస్తకాలు, స్టడీ మెటీరియల్‌ను తపాలా శాఖ ద్వారా సులభంగా పంపించేందుకు అవకాశం లభిస్తుంది. గతంలో ఉన్న ప్రింటెడ్ బుక్ పోస్ట్‌ను గత ఏడాది అక్టోబర్ నుంచి నిలిపివేసి విద్యార్థుల సౌలభ్యం కోసం ఆ స్థానంలో జ్ఞాన పోస్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. 300 గ్రాముల వరకు బరువుకు రూ.20 చెల్లించాల్సి ఉంటుంది. ట్రాక్ అండ్ ట్రేస్ సదుపాయం కోసం అదనంగా మరో రూ.17 చెల్లించాలి.

గుర్తింపు పొందిన విద్యా బోర్డులు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు విద్యార్థులకు కరస్పాండెంట్, రెగ్యులర్ కోర్సుల కోసం సిలబస్‌లో సూచించిన విధంగా ఈ పుస్తకాలు ఉండాలి. వివిధ పోటీ పరీక్షల అభ్యర్థులు ఉపయోగించే పుస్తకాలు, సామాజిక, సాంస్కృతిక, మతపరమైన సాహిత్యానికి సంబంధిత చట్టానికి లోబడిన జారీ చేయబడిన లేదా ప్రచురించబడిన పుస్తకాలు మాత్రమే అనుమతిస్తారు.

**ఈ నిబంధనలు తప్పనిసరి**

జ్ఞాన పోస్ట్ ద్వారా పంపే ప్యాకెట్ బుకింగ్ కోసం కనీస బరువు 300 గ్రాములు ఉండాలి.. గరిష్ఠంగా 5 కిలోలు దాటకూడదు.

జ్ఞాన పోస్ట్ ద్వారా వాణిజ్యపరమైన పుస్తకం ఏదీ పంపకూడదు.

నిర్ణీత వ్యవధిలో ప్రచురించే పుస్తకాలు అయి ఉండకూడదు(వారం, పక్షం, నెలవారీ, ద్వైమాసిక, త్రైమాసిక, అర్ధవార్షిక మ్యాగజైన్లు, జర్నల్ లేదా ఇతర ప్రచురణలు వంటివి).

పుస్తకాలపై పుస్తకాల జాబితా తప్ప ఎటువంటి ప్రకటనలు ఉండకూడదు.

ప్యాకెట్‌లోని ప్రతి పుస్తకంపై ప్రింటింగ్ ప్రెస్ పేరు లేదా ప్రచురణకర్త పేరు ఉండాలి.

విశాఖ సమాచారమ్
మంగళవారం 13-5-2025

# అందుకే ట్రంప్ జోక్యం చేసుకున్నారా?

గత నెల 22న కశ్మీర్‌లో జరిగిన ఘోరమైన ఉగ్రవాద దాడి తర్వాత.. భారత్ పాక్ మధ్య పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. యుద్ధం పూర్తి స్థాయిలో మొదలు అవుతుండగా.. ఇది అణు యుద్ధానికి దీరి తీస్తుందనే భయాలు పెరగడంతో ట్రంప్ ప్రభుత్వం జోక్యం చేసుకుంది. ప్రారంభంలో సంకోచం ఉన్నప్పటికీ.. భారతదేశం , పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో అమెరికా అధికారులు కీలక పాత్ర పోషించారని న్యూయార్క్ టైమ్స్ నివేదిక వెల్లడిరచింది. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిస్పందనగా.. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ దాడులు చేసింది. ఉగ్రవాద శిబిరాలనే భారత్ టార్గెట్ చేసినప్పటికీ.. పాకిస్థాన్ మాత్రం కయ్యానికి కాలు దువ్వింది. డ్రోన్లు, క్షిపణులను భారత నగరాల వైపు పంపింది. దీనికి భారత్ కూడా దీటుగా బదులిచ్చింది. దీంతో ఇది ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధంగా మారే అవకాశం కనిపించింది. భారత్ చేపట్టిన వైమానిక దాడులతో పాకిస్థాన్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది.

పాకిస్థాన్‌పై భారత్ స్పష్టమైన ఆధిక్యం చూపుతున్న వేళ.. కాల్పుల విరమణకు మోదీ సర్కారు అంగీకరించడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అయితే ఇది అణు యుద్ధంగా మారే ప్రమాదం ఉందనే సమాచారంతో అమెరికా రంగంలోకి దిగి ఇరు దేశాలను కాల్పుల విరమణకు ఒప్పించినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడిరచింది. అమెరికా తరఫున ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో భారత్, పాకిస్థాన్‌లతో చర్చలు జరిపారు. ఉపాధ్యక్షుడు వాన్స్ ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ.. "ఇది ప్రాథమికంగా అమెరికాకు సంబంధించిన విషయం కాదు" అన్నారు. రెండు దేశాలను శాంతింపజేయడానికి అమెరికా ప్రయత్నించగలదు.. కానీ 'ఇది అమెరికా పోరాటం కాదు' అని ఆయన పేర్కొన్నారు. అయితే.. ఒక్క రోజులోనే పరిస్థితి తీవ్రతను గ్రహించి.. వాన్స్, రూబియో ఇద్దరూ జోక్యం చేసుకున్నారు. పాకిస్థాన్, భారత వైమానిక దళాల మధ్య తీవ్రమైన పోరాటాలు జరిగాయని.. పాక్ 300 నుంచి 400 డ్రోన్‌లను భారత భూభాగంలోకి పంపిందని తెలియడంతో అమెరికా జోక్యం చేసుకుంది. భారత్ రావల్పిండిలోని నూర్ ఖాన్ వైమానిక స్థావరంపై దాడి చేసినప్పుడు పరిస్థితి మరింత తీవ్రమైంది. ఈ స్థావరం పాకిస్థాన్‌కు ఒక ముఖ్యమైన సైనిక కేంద్రం మాత్రమే కాదు.. ఆ దేశ అణ్వాయుధాలను నిర్వహించే వ్యూహాత్మక ప్రణాళికల విభాగానికి కూడా దగ్గరగా ఉంది. అటువంటి ప్రదేశంలో దాడి జరిగితే అణు యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉంది. పాకిస్థాన్ అణు కార్యక్రమం గురించి తెలిసిన ఒక మాజీ అమెరికా అధికారి న్యూయార్క్ టైమ్స్‌తో మాట్లాడుతూ.. పాకిస్థాన్‌కు అతిపెద్ద భయం 'దాని అణు కమాండ్ వ్యవస్థ దెబ్బతినడమే' అని అన్నారు. నూర్ ఖాన్‌పై దాడిని భారతదేశం నుండి వచ్చిన హెచ్చరికగా భావించవచ్చని ఆయన పేర్కొన్నారు. పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ అణ్వాయుధాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకునే జాతీయ కమాండ్ అథారిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. అయితే.. పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ అణు ఆయుధాల వాడకం గురించి చర్చించకూడదని అన్నారు. పెంటగాన్ ఈ పరిస్థితిని తీవ్రంగా పరిగణించింది. 'అణు శక్తులు ఘర్షణ పడి పెద్ద సంఘర్షణకు దారితీసే ఏ పరిస్థితిలోనైనా మేము ఆందోళన చెందుతాము' అని ఉపాధ్యక్షుడు వాన్స్ చెప్పారు. ఇటీవల భారతదేశ పర్యటన నుండి తిరిగి వచ్చిన వాన్స్.. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నేరుగా ఫోన్ చేసి.. పరిస్థితి తీవ్రతను వివరించారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ సయ్యద్ అసిమ్ మునీర్‌తో రూబియో చర్చలు జరిపారు. రెండు దేశాల విదేశాంగ మంత్రులను కూడా సంప్రదించారు. ఈ చర్చల ఫలితంగా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణలో అమెరికా పాత్రను పాకిస్థాన్ ప్రశంసించింది. అయితే భారత్ మాత్రం ఈ విషయంలో స్పందించలేదు.

మంగళవారం 13-5-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
వైశాఖ మాసం

పంచాంగం

| | |
|---|---|
| తిథి | : బ. పాడ్యమి రా. 12.36 |
| నక్షత్రం | : విశాఖ ప. 9.09 |
| వర్జ్యం | : ప. 1.35 ల 3.21 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# ఎవరీ బలూచ్ ఫైటర్లు.. పాక్‌తో వైరమేంటి?

బలూచిస్తాన్‌లో బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) దాడులు పాకిస్తాన్‌కు తీవ్ర ముప్పుగా మారాయి. పాకిస్తాన్ సైన్యంపై వరుస దాడులు చేస్తూ, పట్టణాలను స్వాధీనం చేసుకుంటోంది బీఎల్ఏ. బలూచిస్తాన్‌ను స్వతంత్ర రాజ్యంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్న బీఎల్ఏ, పాకిస్తాన్ ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

ఓవైపు ఆర్థిక సంక్షోభం, మరోవైపు భారత్ విరుచుకు పడుతుందేమో భయంలో ఉన్న పాకిస్తాన్‌కు మరో షాక్ తగిలింది. బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడులతో పాకిస్తాన్ ఆర్మీ అల్లాడిపోతోంది. కొన్ని రోజుల క్రితం పాక్ సైనికులు వెళుతున్న ట్రైన్‌ని హైజాక్ చేసిన బీఎల్ఏ(బలూచ్ లిబరేషన్ ఆర్మీ) లేటెస్టుగా బలూచిస్తాన్‌లో ఓ టౌన్‌ని కూడా స్వాధీనం చేసుకుంది. బీఎల్ఏ వరుస దాడులతో బలూచిస్తాన్‌పై పాకిస్తాన్ నియంత్రణ కోల్పోతోంది. తాజా దాడిలో పాక్ సైనికులను బంధించి మంగుచోర్ పట్టణాన్ని బీఎల్ఏ స్వాధీనం చేసుకుందని సమాచారం. బలుచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ప్రకటించాలని బీఎల్ఏ పోరాడుతోంది. ఇప్పటికే బీఎల్ఏ దాడుల్లో వందలాదిమంది పాక్ సైనికులు మృతి చెందారు. సొంత దేశంలో నిరసనకారుల నుంచి ఓ పట్టణాన్ని కాపాడుకోలేక పోయిన పాక్.. భారత్పై మాత్రం దాడులకు వెనుకాడబోం అంటూ ప్రకటించడం




హాస్యాస్పదంగా మారింది. పాకిస్తాన్‌కు తలబొప్పి కట్టిస్తున్న ఈ బలూచిస్తాన్ ప్రాంతం గురించిన వివరాలు చూద్దాం.

పాకిస్తాన్‌లోని నైరుతి ప్రాంతమే బలూచిస్తాన్. ఇది పాక్‌లో ఒక ప్రావిన్స్‌గా ఉంది. పాకిస్తాన్ మొత్తం విస్తీర్ణంలో 44 శాతం బలూచిస్తాన్ ఉంటుంది. విస్తీర్ణంపరంగా పాకిస్థాన్‌లో అతి పెద్ద ప్రావిన్స్‌గా బలూచిస్తాన్ ఉంది. అలాగే మిగతా అన్ని ప్రావిన్స్‌లో కెల్లా అతి తక్కువ జనాభా ఉన్న ప్రావిన్స్ కూడా బలూచిస్తానే. బలూచిస్తాన్‌లో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు వనరులు పుష్కలంగా ఉన్నాయి. బ్రిటిష్ ఇండియాలో విలీనం చేయకముందువరకు బలూచిస్తాన్ స్వతంత్ర దేశంగానే ఉండేది. బ్రిటిష్ వారి నుంచి మనకు స్వతంత్రం వచ్చిన తర్వాత దేశ విభజన తర్వాత పాకిస్తాన్‌లో భాగమైంది. ఆ తర్వాత కొంత కాలానికి స్వతంత్ర దేశం కోసం బలూచిస్తాన్ నుంచి డిమాండ్ పుట్టుకొచ్చింది.

అలాగే ఆ ప్రావిన్స్‌లో పాక్ సాగిస్తున్న మారణకాండ కూడా తిరుగుబాటుకు మరో కారణం. 2011 నుంచి 2024 జనవరి వరకు పాక్‌లో మొత్తం 10,078 మంది అదృశ్యం అయ్యారు. అదృశ్యమైనవారిలో 2,752 మంది బలూచ్ పౌరులే. 2001-2017 మధ్య 5,228 మంది బలూచ్ పౌరులు అదృశ్యం కావడం గమనార్హం. ప్రస్తుతం బీఎల్ఏ యాక్టివ్‌గా వేర్పాటువాద కార్యకలాపాలు సాగిస్తోంది. బలూచిస్తాన్ స్వతంత్ర దేశం కావాలనే డిమాండ్‌తో బీఎల్ఏ ఏర్పాటైంది. దశాబ్ద కాలంగా పాకిస్తాన్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తోంది. అయితే పాకిస్థాన్ ప్రభుత్వం, అమెరికా బీఎల్ఏను ఒక ఉగ్ర సంస్థగా గుర్తించాయి. ప్రస్తుతం పాక్, ఇండియాతో యుద్ధం వస్తుందేమో అని భయపడుతున్న క్రమంలో బీఎల్ఏ.. పాకిస్థాన్‌తో పాటు చైనాకు కూడా వార్నింగ్ ఇచ్చింది. వెంటనే బలూచిస్తాన్‌ను వదిలివెళ్లిపోవాలంటూ ఆ రెండు దేశాలను హెచ్చరించింది.

# పద్మభూషణ్ ఆర్.కె.నారాయణ్

## నేడు వర్ధంతి



పత్రికా విలేఖరి నుండి ప్రపంచ సాహితీ ప్రముఖుడి స్థాయి వరకు ఎదిగిన ఆర్.కె.నారాయణ్ తమిళనాడు లోని మద్రాసులో 1906 అక్టోబర్ 10న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం మద్రాసులో, ఉన్నత విద్యాభ్యాసం మైసూర్ లో పూర్తిచేశారు. తన ఉద్యోగ జీవితాన్ని జర్నలిస్ట్ గా ప్రారంభించారు. ఆంగ్ల భాషలో ఆరితేరిన రచయితగా ఖ్యాతి గడించి, పరాయి భాషకు భారతీయ ఆత్మ నింపి తన ప్రత్యేక శైలితో సాహితీ అభిమానులను పెంచుకున్నారు. తన రచనల్లో ఎక్కువ భారతీయ సంస్కృతి, ఆచారవ్యవహారాలు మాల్గుడి అన్న కాల్పనిక ప్రదేశాలలో ప్రస్తావన వర్ణన తప్పకుండా ఉంటుంది. ఈయన రాసిన కొన్ని నవలలు పాఠకులను విపరీతంగా ఆకర్షించి, ఆయనకు ఎనలేని కీర్తిని తెచ్చిపెట్టాయి. రచనా విధానం సులభశైలిలో, సాధారణ పాఠకులకు అర్థమయ్యేలా ఉండి సంచలనాన్ని సృష్టించాయి. పాఠకులందరూ నారాయణ్ రచనల కోసం ఎదురుచూసేలా చేసాయి. పుస్తకం చదవడం కూడా మరో మనిషితో మాట్లాడటంవంటిదే. ఆర్.కె. రచనలు ఆయన సృష్టించిన పాత్రలు మనుష్యులతో స్నేహం చేస్తాయి. నువ్వు రాస్తుంటేనే రచయిత వవుతావు - ఒక యోగిలాగా అదీ ఒక సాధనే అన్న ఆర్.కె మాటలు అక్షర సత్యాలు. ఆయన అసలు పేరు రాసిపురం కృష్ణస్వామి అయ్యర్ నారాయణ స్వామి. పాలకుడికి పాలితుడికి మధ్య భాషా పరమైన అగాధాన్ని పూడ్చినది నారాయణన్. భారతీయ - ఆంగ్ల సాహిత్యానికి విశిష్టమైన గుర్తింపు తెచ్చింది నారాయణన్. ఆయనకు మైసూర్ తో ఉన్న అనుబంధం లోంచి పుట్టుకొచ్చిన సృజనాత్మక పట్టణం మాల్గుడి. దక్షిణ భారతదేశంలో కన్నడ-తమిళ సువాసనలు కలగలుపుగా రూపొందించిన ఓ చిన్న పట్టణం. దీన్ని ఆయన థామస్ హర్డ్ వేసెక్స్ ల చరిత్రలో నిలిచిపోయేలా మాల్గుడి రచన చేశారు. ఆర్.కె రచనల్లో ది గైడ్ హిందీలో ఎవర్ గ్రీన్ హీరో దేవానంద్ హీరో గా ఉండి సంచలనాన్ని సృష్టించింది. ఒక నర్తకికి, సాధారణ టూరిస్ట్ గైడ్ కు మధ్య జరిగిన సంఘటనల సమూహమే ది గైడ్ ఒక చక్కని క్లాసిక్, రొమాంటిక్ చిత్రం. యాత్రా దర్శినులు, నవలలు, కథాసంకలనాలు, వ్యాస సంకలనాలు వంటివి అనేకం రచించి భారతీయ సాహిత్య చరిత్రలో సుస్థిర స్థానాన్ని పొందారు. ది డార్క్ రూమ్, ది ఇంగ్లీష్ టీచర్, స్వామి అండ్ ఫ్రెండ్స్, వెయిటింగ్ ఫర్ మహాత్మా, టాకిటివ్ మాక్, ఎ పెయింటింగ్ ఆఫ్ సైన్స్, ఎ టైగర్ ఫర్ మాల్గుడి, ఎ వెండర్ ఆఫ్ స్వీట్స్, వంటి నవలలు, యాన్ అస్ట్రాలజీర్స్, మాల్గుడి డేస్, ది గ్రాండ్ మదర్స్ టేల్, ఎ హార్స్ అండ్ టు గోట్స్ వంటి కథాసంకలనాలు, ది లక్టట్ గురు, ఎ రైటర్స్ నైట్‌మేర్, స్టోరీ టెల్లర్స్ వరల్డ్ వంటి వ్యాస సంకలనాలు, ది మహాభారత, ది రామాయణ, గాడ్స్ డేమాన్ అండ్ అథర్స్ వంటి అనేక రచనలు రాసిన ఆర్.కె.మనకు చిరస్మరణీయులు. మాల్గుడి డేస్ ను శంకర్ నాగ్ తో టీవీ సీరియల్ గా తీయడంతో దేశంలో ప్రతి ఇంటికి చేరువైంది. నారాయణ్ సాహితీ ప్రస్థానంలో ఆయన ప్రతిభకు పట్టంకట్టి అనేక అవార్డులు ఆయనను వరించాయి. ఎ. సి.చెప్పన్ అవార్డు, సాహిత్య అకాడమీ అవార్డు ( ది గైడ్ రచనకు 1958 ) , 1960లో సాహిత్య అకాడమీ బహుమతి, 1964లో పద్మభూషణ్ పురస్కారాన్ని, 1982లో అమెరికన్ అకాడమీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ అవార్డును అందుకున్న ఆర్.కె. 1989లో రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ అయ్యారు. ఆయన సాహిత్య ప్రస్థానంలో మొత్తం 15 నవలలు, 6 కథాసంపుటాలు, 3 భారతీయ పురాణ గాథలు, 2 యాత్ర గాథలు, 4 వ్యాస సంకలనాలు రాశారు. ఆయన ముల్కరాజ్ ఆనంద్, రాజారావు ల సమకాలికులు. ఆర్.కె లక్ష్మణ్, ఆర్.కె. నారాయణ్ ఇద్దరూ సోదరులు. ఆర్.కె.నారాయణ్ 2001 మే 13న తుదిశ్వాస విడిచారు.

**డా.జె.వి.ప్రమోద్ కుమార్**
**పైడిమెట్ట 9490833108.**

# బ్రహ్మోస్ అంటే భయపడుతున్న పాక్.. ఏంటి ఈ క్షిపణి ప్రత్యేకత..!

పాక్ కవ్వింపు చర్యలకు బుద్ధి చెప్పేందుకు ఇండియా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సక్సెస్ అవ్వడమే కాకుండా ఇంకా కొనసాగుతోందని ఆర్మీ ప్రకటించింది. పాక్ డ్రోన్స్, మిస్సైల్స్ తో భారత్ పై దాడికి దిగుతున్న తరుణంలో..

ఒకే ఒక్క బాహుబలి క్షిపణి.. ఆ దేశాన్ని దడదడ వణికించింది. పాక్ కు చెందిన 10 కీలక ఎయిర్ బేస్ లను ధ్వంసం చేసేందుకు భారత్ అమ్ములపొంది నుంచి వదిలిన బ్రహ్మోస్.. ముఖ్యమైన ఎయిర్ బేస్ లను ధ్వంసం చేసినట్లు భారత్ ప్రకటించింది. ఇందులో మురిద్, రఫిక్వీ, నూర్ ఖాన్ (చకాలా), రహిమ్యార్, సుక్కుర్, చునియన్ తదితర ఎయిర్ బేస్ లు ధ్వంసం అయినట్లు తెలుస్తోంది.

**బ్రహ్మోస్:**

పాకిస్తాన్ ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడమే కాకుండా పాక్ తోకముడిచి అమెరికా ద్వారా రాజీకి వచ్చేలా చేసిన బ్రహ్మోస్ క్షిపణి.. ఇండియా-రష్యా సంయుక్తంగా 1998లో నిర్మించిన ప్రాజెక్టు. భూ, జల, గగనతలం.. ఇలా ఎక్కడి నుంచైనా లాంచ్ చేయగల క్షిపణి ఇది. అన్ని కాలాల్లో, అన్ని వాతావరణ పరిస్థితులలో ఈ క్షిపణి పనిచేసే లాంగ్ రేంజ్ సూపర్ సోనిక్ క్రూయిజ్ మిస్సైల్.

**బ్రహ్మోస్ ప్రత్యేకతలు:**

రేంజ్: 450 కిలోమీటర్లపైనే. (800 కి.మీ. వరకు రేంజ్




కొనసాగిస్తున్నట్లు ప్రయోగాల్లో నిర్ధారించారు.)

స్పీడ్: సూపర్ సోనిక్ స్పీడ్. (Mach 2.8 నుంచి 3.0..) అంటే ధ్వని శబ్దానికంటే మూడు రెట్లు వేగంగా ప్రయాణిస్తుంది.

లాంచ్: వాయు, జల, భూ, సబ్ మెరైన్ ల నుంచి కూడా లాంచ్ చేయవచ్చు.

ఖచ్చితత్వం (అక్యూరసీ): అడ్వాన్స్ డ్ గైడెన్స్, నావిగేషన్ ద్వారా టార్గెట్ మిస్ అవ్వకుండా రీచ్ కాగలదు.

పే లోడ్: హై ఎక్స్ ప్లోజివ్ (అత్యధిక పేలుడు) వార్ హెడ్ ను క్యారీ చేయగలదు.

ఇండియన్ నేవీలో బ్రహ్మోస్ వాడకం 2005 నుంచి ఉంది. INS Rajputలో మొట్టమొదటి బ్రహ్మోస్ క్షిపణిని వినియోగించారు. 2007 నుంచి ఇండియన్ ఆర్మీలో కూడా వినియోగిస్తున్నారు.

**ఉత్తర ప్రదేశ్ నూతన బ్రహ్మోస్ యూనిట్ ప్రత్యేకతలు:**

రక్షణ శాఖ ఉత్తరప్రదేశ్ లో నూతన బ్రహ్మోస్ యూనిట్ ను ఆదివారం (మే 11) ప్రారంభించింది. సంవత్సరంలో 80 నుంచి 100 బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణిలను తయారు చేసే కెపాసిటీ ఈ యూనిట్ కు ఉంది. తర్వాత 100 నుంచి 150 నెక్ట్స్ జెనరేషన్ మిస్సైల్స్ ను ఉత్పత్తి చేస్తారు.

బ్రహ్మోస్ క్షిపణి బ్రహ్మోస్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసింది. భారత్ కు చెందిన DRDO, రష్యాకు చెందిన NPO సంస్థలు సంయుక్తంగా తయారు చేశాయి. ఈ యూనిట్ లో తయారయ్యే మిస్సైల్స్ కు 290 నుంచి 400 కి.మీ. రేంజ్ ఉంటుంది.

త్వరలో తయారు చేయబోయే నెక్ట్స్ జెనరేషన్ బ్రహ్మోస్ మిస్సైల్స్ 1290 కేజీల బరువు మాత్రమే ఉంటాయి (ప్రస్తుతం 2,900 కేజీలు). సుఖోయ్ SU-300 వంటి ఒకేసారి మూడు ఫైటర్ జెట్లను తీసుకెళ్లడం వీటి స్పెషల్.



# ఆఫ్ఘనిస్తాన్‌లో బుద్ధ విగ్రహం

1992లో విధ్వంసానికి ముందు ఆఫ్ఘనిస్తాన్‌లోని బుద్ధ విగ్రహం ఇది.

బామియన్ లోయలోని ఇసుకరాయి కొండలలో చెక్కబడిన ఈ ఎత్తైన విగ్రహం పొడవు దాదాపు 180 అడుగులు. ప్రపంచంలో నిల్చుని ఉన్న భారీ బుద్ధ విగ్రహాలలో ఇది ఒకటి.

సిల్క్ రోడ్డు చరిత్రలో ఈ బుద్ధుడి విగ్రహం మౌనంగా పలకరించేది.

ఈ అరుదైన ఫోటోలో, స్థానికులు బుద్ధుడి పాదాల వద్ద వాలీబాల్ ఆడుతుండటం చూడవచ్చు.

ఒక ఆట, ఒక నవ్వు, శతాబ్దాల ప్రతిధ్వనులకు అద్దం పట్టిన విగ్రహమిది.

కానీ 1990ల ప్రారంభం నాటికి, ఈ భారీ స్మారక చిహ్నం కనుమరుగైంది. శాంతి, కళ, మానవ వారసత్వం అనే దాని ప్రతిరూపాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించిన శక్తులు దానిని శిథిలావస్థకు చేర్చాయి.

ఈరోజున మిగిలి ఉన్నది కొండ అంచున చెక్కిన ఖాళీ గూడు మాత్రమే. దానిపైనా రక్షించుకోవాల్సిన నిలబెట్టుకోవాల్సిన అవసరముందనే వారున్నారు. ఇది ఒక గొప్ప జ్ఞాపకమని వారి భావన.

కొన్ని నష్టాలు కేవలం రాళ్ల గురించే కాదు, అందుకు సంబంధించిన కథలు, ఆత్మ మనల్ని గతంతో కలిపే సున్నితమైన దారమని వారి అభిప్రాయం.

**- యామిజాల**



# క్షురకుడి నుంచీ ఓ పాఠం

ఆయన ఓ సూఫీ జ్ఞాని. పేరు జునాయిద్ బాగ్దాది. ఆయన

"నేనొక రోజు ఓ క్షురకుడి నుండి ఓ పాఠం నేర్చుకున్నాను..." అని చెప్పారు.

ఒక రోజు, గురువుగారి మాటతో జునాయిద్ జుట్టు కత్తిరించుకోవడానికి వెళ్ళారు. అయితే అప్పుడాయన దగ్గర డబ్బు లేదు. డబ్బుల్లేవన్న విషయం చెప్పి అల్లా కొరకు తన జుట్టు కత్తిరించమని అడిగారు. అప్పటికే ఒకదానికి జుట్టు కత్తిరిస్తున్న క్షురకుడు అతనికి చేయడం ఆపి జునాయిద్ కు జుత్తు కత్తిరించాడు. క్షురకుడి కళ్ళు తెలిసాయి. తన దగ్గర డబ్బులున్నప్పుడు తప్పకుండా ఇస్తానని అని బయటకు వచ్చేసారు. సంవత్సరాలు గడిచాయి.

ఈ క్రమంలో జునాయిద్ ప్రఖ్యాత సూఫీ సాధువుగా మారారు.

ఒకరోజు ఆయన క్షురకుడి వద్దకు వెళ్ళి గతంలో తాను క్రాఫ్ చేయించుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ కొంత డబ్బు ఇచ్చారు.

అప్పుడా క్షురకుడు "అయ్యా, మీరు గొప్ప సూఫీ అయ్యారు. కానీ అల్లా నామం మీద చేసిన ఏ పనికైనా మనం ఎవరి నుంచీ ప్రతిఫలం కోరుకోమనే సంగతి మీకు తెలిసిందే కదా?" అంటూ డబ్బులు తిరస్కరించారు.

**- జగదీశ్**

## చరిత్రలో ఈ రోజు (మే 13)

**సంఘటనలు**

1952 : భారతదేశంలో మొట్టమొదటి రాజ్యసభ సమావేశం జరిగింది.

1962: భారత రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ పదవీ స్వీకారం.

1967: భారత రాష్ట్రపతిగా జాకీర్ హుస్సేన్ పదవీ స్వీకారం.

2008: పింక్ సిటీగా పెరుపొందిన జైపూర్ లో ఉగ్రవాదుల బాంబుపేలుళ్ళు, 75 మంది మృతి.

2011: మమతా బెనర్జీ (తృణమూల్ కాంగ్రెస్) పశ్చిమ బెంగాల్ లో, 34 ఏళ్ళ కమ్యూనిస్ట్ పాలనను, తుడిచి వేసింది.

**జననాలు:**

1857: రోనాల్డ్ రాస్, శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత

1905: ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, భారత ఐదవ రాష్ట్రపతి

1909: వజల కాళిదాసు, కవి, రచయిత, బహుముఖ ప్రజ్ఞాని.

1956: రవిశంకర్, ఆధ్యాత్మిక గురువు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు..

1971: వాణి విశ్వనాథ్ , తెలుగు, తమిళ, మళయాల, చిత్రాల నటి .

**మరణాలు:**

2001: ఆర్.కె. నారాయణ్, భారత నవలా రచయిత

2nd pages11.qxd 5/12/2025 7:40 PM Page 5



# టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక



**పరవాడ, (విశాఖ సమాచారమ్):–** పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామంలో.మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో సోమవారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడుగా బోజంకి అప్పలనాయుడు ,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి బండారు వీరు నాయుడు, ఉపాధ్యక్షులుగా వెన్నెల గిరి లను నియమించారు. కార్యనిర్వాహక కార్యదర్శిగా వెన్నెల అప్పారావు, కొండ్రపు అప్పారావు, మఠం అచ్చిబాబు,, కార్యదర్శిగా రొంగలి సత్తిబాబు, పెదపాటి మహేష్, జంగాల త్రినాథ్.,కోశాధికారులుగా గోపి కనకరాజు, పైలా సన్యాసిరావు లను ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమంలో పైల రతాల సన్యాసిరావు, గొంప మారు నాయుడు, పైల వరలక్ష్మి , పైల సన్యాసిరావు (చిన్న), పైల కనక రాజు, భోజంకి గోపి, పైల అప్పారావు , పైల సత్యవతి, ఎలమంచిలి కిషోర్, అయ్యబాబు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## రథో గణేష్‌కు మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ స్మారక పురస్కారం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) సంస్థ స్థాపించి ఐదు వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో వివిధ రంగాలలో ప్రతిభ చూపిన వ్యక్తులను గుర్తించి వారికి భారత మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ స్మారక పురస్కారంతో సత్కరించరు. పాత్రికేయునిగా గత 30 ఏళ్లుగా నిస్వార్థ సేవలు అందిస్తున్న రథో గణేష్ ని మాజీ రాష్ట్రపతి జ్ఞాని జైల్ సింగ్ అవార్డుకు కమిటీ వారు ఎంపిక చేశారు. గణేష్ వీడియో జర్నలిస్టుగా సేవలందిస్తూ, పలు స్వచ్ఛంద సేవ, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ లిమ్కా, ఏషియన్ ,ఇండియన్ రికార్డులు సైతం సొంతం చేసుకున్నారు. అదేవిధంగా 6 బెస్ట్ వీడియో జర్నలిస్టు, 24 జాతీయ అంతర్జాతీయ అవార్డులు కూడా సొంతం చేసుకోవడం విశేషం. ఈరోజు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపీజేయు ఇతర సంఘాల ఆధ్వర్యంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో జ్ఞాని జైల్ సింగ్ స్మారక పురస్కారాన్ని ప్రముఖుల చేతుల మీదుగా రథో గణేష్ అందుకున్నారు.

## కేంద్ర హిందీ సలహా సంఘం సభ్యునిగా ఆచార్య యార్లగడ్డ



**ఢిల్లీ:** కేంద్ర వైద్య మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఉన్న హిందీ సలహా సంఘం పునర్నిర్మాణానికి సంబంధించి కీలక నియామకాలు చోటు చేసుకున్నాయి. పద్మభూషణ్ పురస్కార గ్రహీత, సాహిత్య విమర్శకుడు, ప్రఖ్యాత రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ సంఘానికి సభ్యునిగా నియమితులయ్యారు. హిందీ సలహా సంఘం కేంద్ర మంత్రిత్వ శాఖల హిందీ కార్యక్రమాల అమలును పర్యవేక్షిస్తూ, భాషా పరంగా సమతుల్యతకు దోహదపడే విధంగా పని చేస్తుంది. ఇందులో మొత్తం పదిహేడు మంది సభ్యులు ఉండగా, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాత్రమే దక్షిణ భారతదేశం నుంచి ఎంపిక కావటం ప్రాధాన్యతను సంతరించుకుంది. భాషా భిన్నతలు గల దేశంలో, దక్షిణాది రాష్ట్రాల హిందీ మద్దతుదారుల జ్ఞానం, అనుభవం కూడా కేంద్ర సంస్థల్లో ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. యార్లగడ్డ నియామకం ఈ కోణంలో ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంది. ఆచార్య యార్లగడ్డ హిందీ భాషా అభివృద్ధికి చేసిన కృషి సుపరిచితమే. అటు తెలుగులో, ఇటు హిందీలో అత్యున్నత ప్రతిభను ప్రదర్శించే సాహితీవేత్తగా ఆయనకు దేశవ్యాప్తంగా గుర్తింపు ఉంది. ఆయన చేసిన సాహితీ సేవలకుగాను పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి అత్యున్నత పురస్కారాలు లభించాయి. ఈ నియామకం మూడేళ్ల కాలానికి వర్తిస్తుంది. ఈ వ్యవధిలో హిందీ పరిపాలనా వ్యవస్థలలో సమగ్రత, ప్రాంతీయ భాషలతో మైత్రి, హిందీ కార్యక్రమాలలో సమగ్ర మానవ వనరుల వినియోగానికి సంబంధించి యార్లగడ్డ సలహాలు దిశానిర్దేశకంగా పని చేయనున్నాయి. ఈ సంఘంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సభ్యత్వం దక్షిణాది రాష్ట్రాల మేధస్సుకు వచ్చిన గౌరవమే కాక, భాషా సమరసతకు దోహదపడే శుభ సంకేతంగా భావించవచ్చు.

## సీనియర్ జర్నలిస్ట్ కే వీ శర్మకు మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్ సింగ్ స్మారక పురస్కారం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):–** విశాఖ సందేశం పత్రిక ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్ కేవీ శర్మకు అరుదైన పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) సంస్థ ఐదవ వార్షికోత్సవం, వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ (ఏపీజేయు) మరియు శ్రీ గోసంరక్షణ సమితి, వినోద్ ఫౌండేషన్, ఆధరణ చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థలు సంయుక్త నిర్వహణలో భారతదేశంలో మొదటిసారిగా జాతీయస్థాయి పురస్కారాల బహుకరణ కార్యక్రమం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎండి షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని సీనియర్ జర్నలిస్ట్ గా,విశాఖ సందేశం ఎడిటర్ గా విధులు నిర్వహిస్తున్న కేవీ శర్మకు జ్ఞాని జైల్ సింగ్ అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ జాతీయ స్థాయి పురస్కారానికి తనను ఎంపిక చేసిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రిలయన్స్ ఫౌండేషన్ సహకారం

**" శాస్త్రవేత్తల సలహాతో సరైన విత్తన ఎంపిక తో అధిక దిగుబడి"**
**- విశాఖ సమాచారమ్ ప్రతినిధి తో రైతు ఏవి సన్యాసి నాయుడు**




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):–** వాద్రాపల్లె గ్రామానికి చెందిన రైతు ఏవి సన్యాసి నాయుడు పెద్దగా చదువుకోలేదు. ఏడువ తరగతి తో చదువు ఆపేసిన ఈ రైతు తన చిన్నతనం నుంచి వ్యవసాయం చేయడం ప్రారంభించారు. భార్య తొమ్మిదవ తరగతి చదువుకున్నారు. ఆమె కూడా వ్యవసాయానికి చేదోడు వాదోడుగా వుంటుంది. అంతే కాదు ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తోంది. విత్తన ఎంపిక నుంచి, భూమి నిర్వహణ వరకు అన్నింటిలోనూ మద్దతుగా ఉంటారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారిని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. వారి గ్రామ పరిసరాల్లో ఆవ ప్రాంతం ఎక్కువ. అటువంటి ప్రాంతంలోనే వీరు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని కలిగి ఉన్నారు. అటువంటి పరిస్థితులలో వారు తీసుకున్న కొన్ని నిర్ణయాలు వారి జీవితంలో మంచి మలుపును తీసుకువచ్చాయి. ఈ వివరాలను రైతు నరసింగరావు విశాఖ సమాచారమ్ ప్రతినిధి తో తన అనుభవాలను పంచుకున్నారు. ఇంతకాలం ప్రతి సంవత్సరం వరి పంటనే సాగుచేస్తూ వచ్చాను. కానీ దిగుబడి తక్కువగా ఉండేది. వ్యవసాయం పట్ల ఆసక్తి ఉన్నప్పటికీ తగిన ఫలితాలు రాలేదు. రిలయన్స్ ఫౌండేషన్ మా గ్రామానికి వచ్చి డిజిటల్ ఫార్మ్ స్కూల్ కార్యక్రమం ద్వారా రైతులకు వివిధ కార్యక్రమాలు చేస్తునారు. నేను వారు చేస్తున్న కార్యక్రమలో చేరి నా పొలముకు వున్న సమస్యను తెలియజేశాను. నేను ఎరువులు సక్రమం గా వేస్తున్నప్పటికి, పంటల యాజమాన్యం ఆచరించినప్పటికి అంతగా దిగుబడి సాదించలేకపోతున్నాను అని తెలియజేశాను. దానికి శాస్త్రవేత్త ఒకసారి భూసార పరీక్షలు చేయించమని తెలియజేశారు. వారి సూచనల మేరకు నేనూ నా భూమికి శాంపిల్ తీసి రిలయన్స్ ఫౌండేషన్ వారికి ఇచ్చాను. వారు నా శాంపిల్‌ను కె.వి.కె కొండంపూడి కి పంపి, భూసార పరీక్ష చేయించి శాస్త్రవేత్త ద్వారా నివేదిక అందజేశారు.

ఆ నివేదిక ఆధారంగా, నా భూమి చౌడు భూమి కావడంతో, శాస్త్రవేత్తల సలహా మేరకు చౌడు భూమికి అనుకూలమైన రకం ఎంచుకోవాలని చెప్పారు. ఫౌండేషన్ వారు బి. సి. టి. కృషి విజ్ఞాన్ కేంద్రం ద్వారా ఎం.సి.ఎం-103 అనే రకాన్ని సూచించారు. ఇది చౌడు భూములకు అనువైనదని, సన్న రకం తినడానికి అనువు అగురకం, పంటకాలం 120 రోజులని, చేను కూడా పడిపోకుండా వుంటుందని తెలియజేశారు. ఈ రకం కూడా బిసిటి కెవికె వారు నాకు రిలయన్స్ ఫౌండేషన్ ద్వారా నాతో పాటుగా ఐదుగురు రైతులకు ఉచితముగా ఇవ్వడం జరిగినది . నవంబర్ నెలలో పంట సాగు ప్రారంబించి, వారు సూచించిన విధంగా సాగు పద్ధతులను అనుసరించాను. ఈ రకానికి అధిక పిలకలు వచ్చాయి. బియ్యం సన్నగా, తినడానికి బాగుంటుంది. పంట కూడా పడిపోవడం లాంటివి లేకుండా బాగా నిలబడింది. పంట కాలములో రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఎప్పటికప్పుడు వారు ఇచ్చే వ్యవసాయ సాంకేతిక సలహాలు, ఎరువుల నిర్వహణ, పురుగుల నివారణ, నీటి యాజమాన్యం, వాతావరణ సూచనలు అన్నింటినీ పాటించాను. పంట చేతికి రాగానే, మంచి దిగుబడి వచ్చింది. గతంలో ఎకరానికి 15 క్వింటాళ్లు వచ్చేవి, ఈసారి 26 క్వింటాళ్లు వచ్చాయి 1 క్వింటా రూపాయలు 2300 చెప్పున అమ్మగా, మొత్తం మూడు ఎకరాల్లో పంట వేసి, రూ. 80,000 పెట్టుబడితో రూ. 99,4 00 ఆదాయం సాధించాను. పొలనికి అనువుగా సరైన విత్తన ఎంపిక, సమయానికి శాస్త్ర వేత్తల శాస్త్రీయ పద్ధతులు అనుసరించడం వల్ల నేను ఈ అధిక దిగుబడిని పొందగలిగాను. ఇది నా వ్యవసాయ జీవితంలో ఒక మైలురాయిగా నిలిచింది.

# ఘనంగా తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీను జన్మదిన వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీష్ డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ముగ్గురు కలిసి తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమక్షంలో జన్మదిన కేక్ కటింగ్ చేసి రాష్ట్ర అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనసభ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావు అత్యధిక మెజార్టీ 95వేలతో విజయం సాధించి రాష్ట్రములో ప్రథమ స్థానంలో ఉన్నారని, రాష్ట్ర పార్టీ కార్యాలయం లో నిరంతరం ప్రజాసేవలో ఉంటూ అటు కార్యకర్తలకు ఇటు ప్రజల సమస్యలపై పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా ఉన్నారని అన్నారు. బుద్ధ నాగ జగదీష్ మాట్లాడుతూ నవ్యాంధ్ర నిర్మాత దార్శినికుడు తెలుగుదేశం అధినేత అమరావతి రూపశిల్పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశంలో నవ యువకుడు భవిష్యత్తు రాష్ట్ర రథసారథి నారా లోకేష్ నేతృత్వంలో శ్రీనన్న ప్రజాసేవలో మరింత పురోగమించాలని రాష్ట్ర ప్రజలు ఆకాంక్షిస్తున్నారని నాగ జగదీష్ అన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ మాట్లాడుతూ తెలుగుదేశం అంటే బీసీలను బీసీ నాయకులకు పార్టీ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అనడానికి నిదర్శనం రాష్ట్ర పార్టీ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావ్ అని, అతను అన్ని వర్గాల వారికి పారదర్శకంగా ముందుకు వెళ్తున్నారని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు టిడిపి పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు కసింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ పార్లమెంట్ బీసీ సెల్ అధికారి ప్రతినిధి విల్లూరి రమణబాబు టి ఎన్ టి యు సి పార్లమెంట్ కార్యదర్శి బుద్ధ భువనేశ్వరరావు పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ టి ఎన్ టి యు సి ఆర్గనైజింగ్ కార్యదర్శి సాలాపు నాయుడు ఓమ్మి సత్యనారాయణ మొల్లి రమణ శ్రీకాకుళం గణపతి లోవరాజు విల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుద్ధ పూర్ణిమ వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** స్థానిక సిద్దార్ధ సోషల్ సర్వీస్ & కల్చరల్, అసోసియేషన్, అధ్యక్షులు ,బౌద్ధ సంఘాల సమాఖ్య ప్రతినిధి బల్లానాగభూషణం ఆధ్వర్యములో పట్టణంలో గలనెహ్రూ చౌక్ జంక్షన్ లో ఉన్న భగవాన్ బుద్ధుని విగ్రహం వద్ద బుద్ధ భగవానుని 2569 వ జయంతి (బుద్ధ పూర్ణిమ) వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో ముందుగా భగవాన్ బుద్ధుని విగ్రహానికి సంస్థ అధ్యక్షులు బల్లా నాగభూషణం పూలమాలవేయగా , నూకాంబిక దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు జ్యోతి ప్రజ్వలన చేశారు. బల్లానాగభూషణము భగవాన్ బుద్ధునికి ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు చేసి మాట్లాడుతూ భగవాన్ శ్రీ బుద్ధుని జయంతి వేడుకలను ఈ దినం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకుని భగవాన్ బుద్ధుని స్మరించు కుంటారని అటువంటి మహనీయుడు శాంతి ప్రదాత గౌతమ బుద్ధుని జయంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. " ప్రపంచశాంతికి మొట్ట మొదటి మార్గదర్శకుడు భగవాన్ బుద్ధుడు అని ఆ బుద్ధుని శాంతి మార్గమే ప్రపంచ శాంతికి శరణ్య మార్గమని అలాగే బుద్ధుని అహింసా శాంతి ధర్మ మార్గాలను, పంచశీల సూత్రాలను, అష్టాంగ మార్గాలను ప్రతీ ఒక్కరు ఆచరించి ప్రపంచ శాంతికి దోహదపడాలని అన్నారు. అనకాపల్లి కి మణిహారంగా శంకరంలో గల ప్రముఖ బౌద్ధక్షేత్రం బొజ్జన్నకొండ బుద్ధుని మరణానంతరం పూజ్య బౌద్ధ బిక్షువులు బౌద్ధ సన్యాసినులచే ఆనాడు ఎంతో బౌద్ధ కళాకృతిలో నిర్మించారన్నారు .నిర్వాహకులు అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. సంస్థ కార్యదర్శి వినకోట నీలేష్ గుప్తా, ఉపాధ్యక్షులు పట్నాల కృష్ణమోహన్సహాయకార్యదర్శి రొబ్బి మల్లేశ్వరరావు, సాహితీ వేత్త డా...ఇమ్మిడిశెట్టి చక్రపాణి, బౌద్ధ అసోసియేషన్ ప్రతినిధులు దూలం బూసి రాజు, పల్లా బాబ్జీ, బండి అప్పారావు, దయాల్ రాజ్, సాపలనూకరాజు, సామాజిక ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# గ్యాస్ట్రిక్, హార్ట్ ఎటాక్, ఫిట్స్ వ్యాధులపై గ్రామీణ వైద్యులకు అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):–** గ్యాస్ట్రిక్, హార్ట్ ఎటాక్, పిట్స్, ఇలా పలు వ్యాధులపై వాటి లక్షణాలపై గ్రామీణ వైద్యులకు అవగాహన కార్యక్రమం ఆదివారం స్థానిక వివేకానంద ఫంక్షన్ హాల్ జరిగింది. ఆయా విభాగాల్లో స్పెషలిస్టులైన డాక్టర్లు ఆర్ పవన్ కుమార్, కే. తిరుపతి , టి సురేష్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా ఆధ్వర్యంలో వేదశ్రీ ఆసుపత్రి సౌజన్యంతో జరిగిన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నరాల వైద్య నిపుణులు ఆర్ పవన్ కుమార్, గ్యాస్ట్రో వైద్య నిపుణులు డాక్టర్ కే. తిరుపతి ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ సింహాచలం నాయుడు, క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ కే. మురళీధర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ టి. సురేష్ బాబు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. స్థానిక సంఘం ఇన్చార్జ్ అలకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి గౌరవాధ్యక్షులు మమ్ముల తిరుపతిరావ్, అల్లాడ త్రినాథ్, జోనల్ కార్యదర్శి గద్దె చిరంజీవి, విశాఖపట్నం ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్, అనకాపల్లి గ్రామీణ వైద్య సంఘం నాయకులు అల్లక రాజు, కే.వీరభద్రరావు, వై.వి రమణాజీ ,మారోజు సత్యనారాయణ, టీవీ రమణారావు, మహేష్, బత్తుల రమేష్, నీలిమ , అనంత లక్ష్మి అధిక సంఖ్యలో గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

## డీఎస్సీ - సోషల్ (స్కూల్ అసిస్టెంట్)

### ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం(1900-1950)

**10 వ తరగతి**

8. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో అక్ష / కేంద్ర రాజ్యాల కూటమికి జర్మనీ నాయకత్వం వహించగా, మిత్ర రాజ్యాల కూటమికి అమెరికా, రష్యాలు నాయకత్వం వహించాయి.

9. మొదటి ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం 1914 జూన్ 28న ఆస్ట్రియాకు చెందిన ఆర్చ్ డ్యూక్ ఫ్రాంజ్ ఫెర్డినాండ్ ఒక సెర్బియన్ ఉన్మాది చేతిలో హత్య కావించబడటం . దీనితో ఆస్ట్రియా యుద్ధం ప్రకటించింది. బ్రిటన్ , ఫ్రాన్స్, రష్యా కూటమిలో సెర్బియా ఉండడంవల్ల ఆస్ట్రియా దండెత్తటంతో సెర్బియాకి మద్దతుగా ఆ దేశాలు వచ్చాయి. దాంతో ఆస్ట్రియా పక్షాన ఉన్న జర్మనీ , ఇటలీలు కూడా యుద్ధంలో చేరటంతో మొదటి ప్రపంచ యుద్ధం మొదలైంది.

10. రెండవ ప్రపంచ యుద్ధం 1939 సెప్టెంబర్ 1న డాంజింగ్ రేవును జర్మనీకి అప్పగించడానికి పోలాండ్ నిరాకరించడం వలన 2 వ ప్రపంచ యుద్ధ ం మొదలైంది.

11. 1870లో ఫ్రాన్స్ ని ఓడించిన తర్వాత జర్మనీ ఛాన్సలర్ బిస్మార్క్ 1879లో ఆస్ట్రియాతోనూ, 1882లో ఇటలీతోను రహస్య ఒప్పందాలు కుదుర్చుకున్నాడు.

12. 1907లో రష్యా , ఫ్రాన్స్, బ్రిటన్ లు మూడు మిత్ర దేశాల కూటమిగా ఏర్పడ్డాయి.

13. మొదటి ప్రపంచ యుద్ధం 1919 లో వర్సయిల్స్ శాంతి సమావేశంతో ముగిసింది. ఈ సమావేశంలో 32 దేశాలు పాల్గొన్నాయి. ఈ సమావేశంలో యుద్ధ విజేతలైన అమెరికా ,బ్రిటన్ ,ఇటలీ ,జపాన్లు కూడా పాల్గొన్నాయి. ఓడిపోయిన దేశాలు రష్యా జర్మనీ , ఆస్ట్రియా , టర్కీ దేశాలు పాల్గొనలేదు.

14. జర్మనీ , ఫ్రాన్స్ నుండి 1871లో ఆల్సాస్ , లొరైన్ ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది.

15. వర్సయిల్స్ సంధి వలన నానా జాతి సమితి ఏర్పడింది.

16. రష్యా 1924లో సోవియట్ సోషలిస్ట్ దేశాల సమాఖ్య గా - యు. ఎస్ .ఎస్ .ఆర్
గా మారింది

17. 1918లో బ్రిటిష్ మహిళలకు ఓటు హక్కు లభించింది.

18. 1970 మార్చి 8న సెంట్ పీటర్స్ బర్గ్ నగరంలో పదివేల మంది మహిళలు , కార్మికులు నిరసన చేపట్టి రొట్టె, శాంతి కావాలని కోరారు. ఈ నిరసనలతో కంగారు పడిపోయిన జార్ నికోలస్- 2 పరారీ కావడంతో రష్యన్లు తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. దీన్నే 1917లో సంభవించిన తొలి రష్యన్ విప్లవమని లేదా మార్చి విప్లమని అంటారు.

19. రష్యాలో కమ్యూనిస్టు పార్టీలో బోల్షెవిక్ లకు వ్లాదిమిర్ లెనిన్ (1870-1924)నాయకత్వం వర్ధించాడు.

20. 1924లో లెనిన్ చనిపోయిన తర్వాత స్టాలిన్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అయ్యాడు.

21. 1918 ఫిబ్రవరి 1 వరకు రష్యా జులియన్ క్యాలెండర్ను అనుసరించింది .అప్పటి నుంచి ప్రపంచమంతా ఉపయోగిస్తున్న గ్రెగోరియన్ క్యాలెండర్ కు మారింది. గ్రెగోరియన్ క్యాలెండర్ తేదీల కంటే 13 రోజులు ముందు ఉంటాయి కాబట్టి మన క్యాలెండర్ ప్రకారము ఫిబ్రవరి విప్లవం మార్చి 12న ,వఅక్టోబర్ విప్లవం నవంబర్ 7న జరిగాయి.

22. 1928లో పంచవర్ష ప్రణాళికలతో యు ఎస్ ఎస్ ఆర్ ప్రణాళిక బద్ధ ఆర్థిక అభివృద్ధిని చేపట్టింది.

23." ది హిస్టరీ ఆఫ్ ఎ కలెక్టివ్ ఫామ్ " అనే పుస్తకం ఎవరు రాశారు ? - ఫెడార్ బెలోవ్

24. ' యానిమల్ ఫామ్ ' అనే వ్యంగ్య నవలను జార్జ్ ఆర్వెల్ రాసాడు.

**- డా.పి.వి.రామ్, ఎం.ఏ, బి.ఈడి, పి.హెచ్.డి**
**విశాఖ సమాచారమ్ 9553574250**

# అక్రమంగా చెట్లు నరికివేత...!!

**వీఆర్ఏ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ట్రాక్టర్ల ద్వారా రవాణా..!!**
**అక్రమంగా చెట్ల నరికిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి**
**నీటి సంఘం అధ్యక్షులు డిమాండ్**



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):–** మండలంలోని పెదపూడి గ్రామపంచాయతీ పరిధిలోని పెదపూడి పెద్ద ట్యాంక్ అనే పేరుతో పిలవబడే చెరువు గర్భంలో సర్వేనెంబర్ 16 లో ఉన్న యూకలిప్టస్ చెట్లను గ్రామానికి చెందిన వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నరికి వేసి రెండు రోజులుగా కలప ట్రాక్టర్ల ద్వారా రవాణా చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న సాగునీటి సంఘం అధ్యక్షులు తాతారావు స్థానిక రెవెన్యూ సిబ్బందికి తెలపడంతో వీఆర్ఏ వెళ్లి ట్రాక్టర్లను అడ్డుకోవడానికి ప్రయత్నించడంతో దురుసుగా ప్రవర్తించిన ట్రాక్టర్ యజమాని చెట్లు నరికించిన వ్యక్తులు వీఆర్ఏని భయభ్రాంతులకు గురి చేయడంతో స్థానిక వీఆర్వో కి తెలియజేశానని వీఆర్ఏ తెలిపారు. అక్రమంగా చెట్ల నరికిన ఘటన పట్ల నీటి సంఘం అధ్యక్షులు తాతారావు మాట్లాడుతూ అధికారులు అందుబాటులో లేని సమయం చూసి అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా చెట్లను నరికి వేసిన వారిపైన రెవెన్యూ సిబ్బందిని బెదిరించి కలపను తీసుకెళ్లిపోయిన వారి పైన శాఖపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని కోరారు. రెవెన్యూ సదస్సులో పెట్టిన అర్జీకి పరిష్కారం ఎప్పుడు? జనవరి 6వ తేదీన పెదపూడి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో చెరువు గర్భం విస్తీర్ణం, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారి నుండి రక్షించాలని, రిసర్వే చేసి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని పెట్టుకున్న అర్జీ పై ఇప్పటికి రెవెన్యూ శాఖ అధికారులు చొరవ చూపడం లేదని ఇకనైనా రెవెన్యూ సిబ్బంది స్పందించి చెరువును సర్వే చేసి దాని వివిధ సరి హద్దులను తెలిపి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాలని కోరారు.

## శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్న విశాఖ మేయర్ శ్రీనివాసరావు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పుఅయిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారిని విశాఖ నగర్ మేయర్ పీలా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరికి ఆలయ అర్చకుల వేద మంత్రాలతో, పూర్ణకుంభంతో, ఆలయ పాలకవర్గ సభ్యులు మరియు అధికారులు ఘన స్వాగతం పలికారు, అమ్మవారి దర్శనం అనంతరం వారికి తీర్థ ప్రసాదం అమ్మవారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు) సహాయ కమిషనర్, ఆలయ ఈవో వెంపలి రాంబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్లు మరియు కార్పొరేటర్లు,ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాంద్రేగులరాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వద్దాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజును సన్మానించిన జనసేన



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మాడుగుల నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజును జనసేన నాయకులు సన్మానించారు. ఆదివారం మాడుగుల కేంద్రంలో పుప్పాల అప్పలరాజు గృహంలో మాడుగుల మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు గట్రెడ్డి శివాజీ, ప్రధాన కార్యదర్శి దాసరి అచ్యుతరావు, పిల్ల నాయుడు, పాము నాగరాజు, దామరౌత్ అశోక్,కోన కొండలరావు, గుమ్మాల నానాజీ, బుదిరెడ్ల కన్నా, అభి గంగాధర్, పడాల శ్రీను, బెజవాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## లలితా దేవి వార్షికోత్సవంలో అన్నసమారాధన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక నిదానం దొడ్డిలో ఉన్న శ్రీ లలితా దేవి ఆలయ 14 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ నిర్వహకులు అమ్మవారి భక్తులకు భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని శ్రీ నూకాంబికా అమ్మవారి దేవస్థానం చైర్మన్ పీలా నాగ శీను, శ్రీ భోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాంద్రేగుల సత్యనారాయణ ఇరువురు అన్న సమారాధనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కన్వీనర్ బుద్ధ కుమార్ సదరం వెంకటరావు బుద్ధ సత్యనారాయణ బొడ్డేడ రమణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఆర్ గల్లీ క్రికెట్ సంబరాలు



**గోపాలపురం, (విశాఖ సమాచారమ్):-** గోపాలపురంలో పెద్దగూడెం10.5.2025 గల్లీ క్రికెట్ పోటీలు ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల నుండి స్కూల్ కి, కాలేజీలకి సెలవులు అయినందున యువకులు పాల్గొన్నారు. సుమారుగా నాలుగు రోజులపాటు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి పాస్టర్స్ రిబ్బన్ కట్ చేసి గల్లీ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. గ్రామ పెద్దలు , శార్వాణి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రాపాక ఫణి కిషోర్ , లు కే వెంకటేశ్వరరావు ఎం రామకృష్ణ సిహెచ్ రవి ఎం అశోక్ ఎం ప్రసాద్ కే శ్యామ్ వి రవి కమిటీ సభ్యులు , యూత్ వారు గ్రామస్తులు అనేకమంది ఈ పోటీలను వీక్షించడానికి చూడ్డానికి ప్రజలు జనసంద్రముగా రావటం జరిగింది అని కమిటీ సభ్యులు తెలియజేశారు.

## పల్లాకు శుభాకాంక్షలు తెలిపిన పైల



**పరవాడ, (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జన్మదినం సందర్భంగా సోమవారం పరవాడ గ్రామానికి చెందిన టిడిపి జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైలా రామచంద్రరావు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన గ్రామ కమిటీ అధ్యక్షుల బట్టు సుబ్బారావుకు అభినందన సభ



**తాళ్లపూడి మండలం విశాఖ సమాచారమ్ కొవ్వూరు నియోజకవర్గ ప్రతినిధి కొల్లి చిన్నబాబు :-** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామ వైఎస్సార్సీపీ పార్టీ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన బట్టు సుబ్బారావుకు వైఎస్ఆర్సిపి పార్టీ తూర్పుగోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ ఇంటి దగ్గర అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, తాళ్లపూడి మండలం అధ్యక్షులు కొలిశెట్టి నాగేశ్వరరావు, కొవ్వూరు మండల అధ్యక్షులు వెంపాటి సురేష్, కొవ్వూరు మండల మాజీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, సర్పంచులు వల్లభశెట్టి చిన్ని,గండి రాంబాబు, రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ సెక్రెటరీ పిట్టా శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు యార్ల బాబురావు, జిల్లా మాజీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గూడా విజయరాజు ,పైడిమెట్ట కన్వీనర్ కొల్లి దుర్గారావు,కొవ్వూరు నియోజకవర్గ సోషల్ మీడియా దాకే రాజు, మాజీ సర్పంచ్ మైలవరపు రాధాకృష్ణ, బూత్ కన్వీనర్లు నల్లాకుల వేణుగోపాలకృష్ణ, కోడి గంగారావు, నామన వీర వెంకటరావు, , వేము రామారావు చాముకూరి సత్యనారాయణ, నామన వెంకటేశ్వరావు, కవల నాగేశ్వరావు, గౌడ్ సంఘం అధ్యక్షుడు బెజవాడ వీర్రాజు,మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా వెంకటస్వామి, శివాలయము మాజీ దేవస్థానం చైర్మన్ యండపల్లి వీర వెంకట సత్యనారాయణ, నాయకులు ,కార్యకర్తలు అభిమానులు బట్టు సుబ్బారావుకు శుభాకాంక్షలు తెలియచేసిన వారిలో ఉన్నారు.

# బావమరుదులను హత్య చేసిన బావ

- మరొకరికి గాయాలు.. ఆసుపత్రి కి తరలింపు
- చింతపల్లి క్యాంప్‌లో ఘటన




**చింతపల్లి. (విశాఖ సమాచారమ్):-** గూడెం కొత్త వీధి మండలం సీలేరు పంచాయతీ చింతపల్లి క్యాంపులో(జి డి సి క్యాంప్ ) ఆదివారం అర్ధరాత్రి జరిగిన సంఘటనలో ఇరువురు వ్యక్తులు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాల య్యాయి.. ప్రాథమికంగా అందిన సమా చారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం సీలేరు సమీపం లోని చింతపల్లి క్యాంపులో బంధువులు మృతి చెందడం తో, ఆ కార్యక్రమంలో హాజర య్యేందుకు గాను, ఒరిస్సా లోని ఇంద్రావతి గ్రామానికి చెందిన కృష్ణ, విశాఖలో ఉన్న రాజు అంత్యక్రియల నిమిత్తం చింతపల్లి క్యాంపు గ్రామం నాకు వచ్చారు.అంత్యక్రియలు అనంతరం మృతులు కృష్ణ, రాజు, నిందితుడు వంతల గెన్ను, సీలేరులో మద్యం తాగినట్లు సమాచారం. అక్కడ నుంచి చింతపల్లి క్యాంపు గ్రామం నకు వెళ్లిన తర్వాత నిందితుడు గెన్ను, కృష్ణ, రాజులకు మద్యం తాగించాడు. ఈ నేపథ్యంలో వంతల గెన్ను, భార్యతో ఘర్షణ పడి,భార్యను కొట్టాడు. మా అక్కను ఎందుకు కొదు తున్నావు? అంటూ అడిగే సరికి,వీరి మధ్య మాటలు కాస్త ఎక్కువై, వాగ్వాదం చోటు చేసుకుంది.

ఈ సంఘటన లో కోపోద్రిక్తుడైన గెన్ను, నాకే ఎదురు చెప్తారా అంటూ కృష్ణ రాజు, గెన్ను ను ప్రశ్నించే సరికి, నాకే ఎదురు చెప్తారా అంటూ ఇంటిలోకి వెళ్లి బరిసె తీసుకువచ్చి మృతుల (కృష్ణ ,రాజు) పై పాసవికంగా దాడి చేశాడు. ఈ సంఘటనలో కృష్ణ, రాజులు అక్కడికక్కడే మృతిచెందగా, వారించేందుకు వెళ్ళిన మరొక వ్యక్తి రాజు కు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలతో ఉన్న రాజును, వైద్యం నిమిత్తము ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో జరిగిన సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

## ఇంచార్జి జిల్లా కలెక్టరు ఎం. జాహ్నవి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని, అర్జీలపై సకాలంలో చర్యలు తీసుకోవాలని ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో ఇంచార్జి జిల్లా కలెక్టరు మరియు జాయింటు కలెక్టరు ఎమ్. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, హౌసింగు పి.డి. వై.శ్రీనివాసరావు, ఎస్.డి.సి. ఎస్.వి.ఎస్. సుబ్బలక్ష్మి, ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో ప్రజల నుండి తీసుకున్న అర్జీల పరిష్కారం గూర్చి సంబంధిత జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేసారు.పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలపై సమీక్ష నిర్వహిస్తూ పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అర్జీలు పెండింగు లేకుండా సకాలంలో పరిష్కరించాలని, అర్జీలో తెలిపిన సమస్యకు సంబంధించి వివరణ స్పష్టంగా తెలపాలని, అర్జీదారునికి సమస్య పరిష్కారం గూర్చి అర్ధమయ్యేవిధంగా తెలియజేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టరు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బుద్ధుడు బోధనలు ప్రపంచాన్ని మేల్కొల్పాయి

## దేవరాపల్లిలో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** బుద్ధుడు బోధనలు ప్రపంచాన్ని మేల్కొల్పాయని, మానవుడు మానవుడిగా మనగలగాలంటే ఏం చేయాలో ఆయన బోధించాడని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం వద్ద సోమవారం మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం ఆధ్వర్యంలో 2569వ సిద్ధార్థ గౌతమ బుద్ధుడు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గౌతమ బుద్ధుడు చిత్రపటం వద్ద రైవాడ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పోతల పాత్రునాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ జలాశయం డిఈ ఆర్. సత్యం నాయుడు జ్యోతి ప్రజ్వలన చేసి బుద్ధ వందనం చేశారు. ఈ వేడుకలను ఉద్దేశించి కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ బుద్ధుడు చెప్పిన సత్యాలు మతాతీతాలు, సమాజం సజావుగా, సాఫీగా సాగాలంటే పంచశీలాలను పాటించడం ఎంతో అవసరం అన్నారు. బుద్ధుడు తాత్విక చింతనలోనూ, మనోవిజ్ఞాన శాస్త్రంలోనూ, సమాజ సంక్షేమంలోనూ, మూలాలకు వెళ్లి, అంతకుముందు ఎవరూ చూడని, ఆలోచించని ఎన్నో విషయాలను మానవ కళ్యాణం కోసం అందించిన మహనీయుడు బుద్ధుడు అన్నారు. మనిషికే మహనీయుడుగా పట్టం కట్టిన ఆ మానవతావాది ప్రతిపాదించిన మార్గాన్ని అనుసరించడమే ఆయనకు అర్పించే అసలైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాలిబాబు, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, దొగ్గ దేముడు నాయుడు, పూడి సత్యారావు, కాటిపాం సామాల నాయుడు, అల్లు అబద్ధం, శెట్టి మంగరాజు, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు సబ్బవరపు మాలిబాబు, కంచిమాల అప్పారావు, మచ్చ రామారావు, తరపల్లి శ్రీరామ్, దేగల సుదర్శన్, సబ్బవరపు కొండలరావు, కాటపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్లుగా స్థలం కోసం వృద్ధుని పోరాటం

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):-** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో 40 ఏళ్లుగా వృద్ధుడు నివాస స్థలము కోసం పోరాటం చేస్తూనే ఉన్నాడు.

**వివరాల్లోకెళ్తే :** కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ నివాసి అయిన కొప్పు శెట్టి సత్యనారాయణ(80 సం.)కు భార్య ఇద్దరు కుమార్తెలు ఇద్దరు కుమారులు తో అద్దె ఇంట్లో నివసిస్తూ ఒక చిన్న బడ్డీ కొట్టు పెట్టుకొని జీవనాన్ని సాగిస్తున్నారు. 1981 సంవత్సరంలో వృద్ధుడైనటువంటి కొప్పిశెట్టి సత్యనారాయణ తల్లిగారైన కొప్పుచెట్టు మహాలక్ష్మి గారికి పిఠాపురం పట్టణం మాదాపురం వెళ్లే దారి రోడ్డు పక్కన ప్రభుత్వం వారు నివాస స్థలాన్ని కేటాయించడం జరిగింది. 1985 సంవత్సరంలో ఆ నివాస స్థలాన్ని రద్దు చేసినట్లుగా నోటీస్ ఇచ్చి, అదే మాదాపూర్ రోడ్డు ప్రక్కన మరల మూడు సెంట్లు నివాస స్థలాన్ని కేటాయించావని చెప్పి ఆ నివాస స్థల పట్టా తమకి అందచేయడం పోవడంతో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ కి వెళ్లి అడగగా, అదే నివాస స్థలం ముగ్గురు పేరు మీద ఇచ్చినట్లు ఉందని అప్పటి ఎంఆర్ఓ గారు చెప్పారన్నారు. ఇదే విషయంపై కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో, స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ లో కూడా దరఖాస్తులు 40 ఏళ్లుగా పెడుతూనే ఉన్నాం. . ఎన్నో ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తమకు ఎటువంటి న్యాయం జరగలేదని ఆయన అన్నారు.

కానీ ఇప్పటికీ న్యాయం జరగలేదని వాపోతున్నారు వృద్ధుడు.

రద్దు చేసిన నివాస స్థలానికి నేటి వరకు మున్సిపల్ పన్ను కట్టించుకుంటున్న పిఠాపురం పట్టణ మున్సిపల్ కార్యాలయం పై మరియు దీనికి కారణమైన నిర్లక్ష్యపు అధికారుల పైన తగిన చర్యలు తీసుకుని 40 ఏళ్లుగా నివాస స్థలం కోసం పోరాడుతున్న వృద్ధుడి కుటుంబానికి నివాస స్థలం కేటాయించి న్యాయం చేయవలసిందిగా బంధువులు మరియు స్థానికులు పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ గారిని డిమాండ్ చేస్తున్నారు. చూపించవలసిందిగా పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ గారిని బంధువులు మరియు స్థానికులు కోరుచున్నారు.

## వెలగపూడి ప్రతాప్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** చిన్నవాల్తేరు మహమ్మదీయ మస్జిద్ ఆవరణలో మన ప్రియతమ నాయకుడు , ప్రజాభంధు, మనసున్నమారాజు, మన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కుమారుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర జన్మదినం సందర్భంగా, మహమ్మదీయ మస్జిద్ యూత్ ఆధ్వర్యం లో గౌసేపాక్ నిషానీ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి వెలగపూడి ప్రతాప్ రుద్ర గారిని సాదరంగా స్వాగతించి కేక్ కటింగ్ నిర్వహించి పేదలకు చీరలు పంపిణీ చేసి అనంతరం మదర్సా విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు, బిస్కెట్స్, పుస్తకాలు, పెన్ పెన్సిల్స్ అందరికి అందజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్ పీతల అమరేంద్ర మరియు వారి కుమారుడు పీతల అవినాష్ యాదవ్ (యాదవాస్ లీడర్)లు పాల్గొని ఈ జన్మదిన వేడుకల్లో ముస్లింపెద్దలు మరియు యూత్ కమిటీ సభ్యుడు అధిక సంఖ్యలో పాల్గొని, మమేకమై నీరాజనాలు పలకుతు అంగ రంగ వైభవంగా వెలగపూడి ప్రతాప్ రుద్ర జన్మదినవేడుకలు నిర్వహించారు

## ఉచిత మెగా వైద్య శిబిరం కు స్పందన

### అభినందించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్యబాబు జడ్పిటిసి రాంబాబు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని ఎల్. బి. పి అగ్రహారం, బంగారుమెట్ట గ్రామాల ఎంపీపీ స్కూల్స్ ప్రాంగణం లో ఆదివారం బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెడికవర్, పుష్పగిరి ఐ హాస్పిటల్ వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డి సత్యారావు వారి సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు, జడ్పిటిసి దొండా రాంబాబు లు పాల్గొని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ వైద్య శిబిరం లో రోగులకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు చేశారు. స్క్రీనింగ్, కంటి పరీక్షలు, కంటి శుక్లాం శాస్త్ర చికిత్సలు, సర్జరీలు, జనరల్ చెకప్, కార్డియాలజీ చెకప్, డెర్మటాలజీ సమస్యలు, హెయిర్ అండ్ కాస్మోటాలజీ, ఆర్థోపెటిక్, యూరినరీ సమస్యలు కు పరీక్షలు చేశారు.

షుగర్, బిపి చెక్ అప్ చేసి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఇందులో కంటి ఆపరేషన్ల కొరకు 15 మందిని వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రికి తరలించారు. 35 మందికి ఈసీజీ పరీక్షలు చేసి హార్ట్ లో ప్రాబ్లం ఉన్న ఏడుగురు వ్యక్తులను ఈకో పరీక్షల కోసం వీళ్ళందర్నీ వైజాగ్ మెడికవర్ హాస్పిటల్ కి తరలించారు. ఈ మెడికల్ క్యాంపుకు సహకరించిన గ్రామ యూత్, నాయకులుకు, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## టీడీపీ వడ్డాది అధ్యక్షులు గా దొండా నరేష్, ఉపాధ్యక్షులు గా ముత్యాల సూరిబాబు



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామం తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు గా దొండా నరేష్, ఉపాధ్యక్షులు గా ముత్యాల సూరిబాబు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ను పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించారు. ఈ కార్యక్రమం లో తలారి శంకర్, కోరుకొండ గురుమూర్తి, సయ్యపురెడ్డి మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంటు నియామక పత్రం అందచేసిన సభాపతి



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** నాతవరం మండలం వైబీ పట్నం గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంటుగా నియమితులైన చిటికెల గంగునాయుడు కి నియామక పత్రాన్ని రాష్ట్ర శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్ , తాండవ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ , మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ , మాజీ డీసీసీబీ డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు , రాష్ట్ర వెలమ సంఘం డైరెక్టర్ సూర్యచంద్ర , పలువురు అధికారులు పాల్గొన్నారు.

2nd pages11.qxd 5/12/2025 7:40 PM Page 7



## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 26 ఫిర్యాదులు

**సమస్యలను తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆర్డీవో ఆదేశం**



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, సమస్యలు పునరావృతం కాకుండా చూసుకోవాలని నర్సీపట్నం ఆర్డిఓ వి వి రమణ అధికారులను ఆదేశించారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా భూ సమస్యలపై ఫిర్యాదులు అందుతున్నాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు . కాగా సోమవారం నాటి కార్యక్రమంలో 26 ఫిర్యాదులు అందాయి. అన్ని ఫిర్యాదులు దాదాపుగా భూ సమస్యలకు సంబంధించినవే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో 20 ఫిర్యాదులు స్వీకరణ

**సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు**



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు మొత్తం 20 ఫిర్యాదులు వచ్చాయి.వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ వివాదాలు మరియు చీటింగ్ తదితర అంశాలు ఉన్నాయి.ప్రతి సోమవారం నిర్వహించే ఈ వేదికలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, స్వయంగా హాజరై, ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో ప్రత్యక్షంగా మాట్లాడారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ చేపట్టి చట్టపరమైన పరిష్కారం అందించాలని సూచించారు.ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా పరిష్కరించడానికి పోలీసు శాఖ కట్టుబడి ఉంది. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు, ఎస్సై వెంకన్న మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గజపతినగరంలో మెగా జాబ్ మేళా

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సహకారంతో రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎంఎస్ఎంఈ ఎన్ఆర్ఐ సాధికారత & గ్రామీణ పేదరిక నిర్మూలన మంత్రి) ఆధ్వర్యంలో గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ గజపతినగరం కాలేజీ నందు మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ప్రతీ ఇంటి నుండి ఒక మహిళా పారిశ్రామికవేత్తని తయారు చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ని ఏర్పాటు చేస్తాము అని తెలియచేసారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళ కి 1264 మంది అభ్యర్థులు అటెండ్ అయ్యారు , వీరిలో పలు కంపెనీలకు 451 మంది ఉద్యోగాల కు ఎంపికయ్యారు మరొక 64 మంది తదుపరి రౌండ్ కు ఎంపిక కావడం జరిగింది. ఈ జాబు మేళా కు 35 బహుళ జాతి కంపనీలు పాల్గొనటం జరిగింది. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 60,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క జాబ్ మేళాలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు ముక్కు శ్రీధర్ జడ్పీటీసీ, ప్రదీప్ ఎక్స్ ఎంపీటీసీ, జి. ప్రశాంత్ కుమార్ జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి, ఎ.పి.ఎస్.ఎస్.డి.సి. తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ రాష్ట్ర ధర్నాలో పాల్గొనండి




**కొవ్వూరు, (విశాఖ సమాచారమ్):-** ఉపాధ్యాయ సమస్యలపై ఈ నెల 14న బుధవారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నా చౌక్ వద్ద నిర్వహించే రాష్ట్ర స్థాయి ధర్నాలో ఉపాధ్యాయులు, ఏపీటీఎఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదిశగా కొవ్వూరు డివిజన్ కార్యకర్తలు, నాయకత్వం కృషి చేయాలని ఏపీటీఎఫ్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు దున్నా దుర్గారావు పిలుపునిచ్చారు. విజయవాడ ధర్నా విజయవంతం చేయుటకు సోమవారం స్థానిక ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలో సమావేశం నిర్వహించారు.

పాఠశాలల్లోని అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు దుర్గారావు తెలిపారు.

విద్యారంగంలో సంస్కరణల పేరుతో 117 జీవో తో ప్రయోగాలు చేయడం శోచనీయం అని దుర్గారావు అన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రత్తి సువర్ణరాజు మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలకు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధానించాలి. అలాగే ప్రతి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కనీసం ఇద్దరు ఎస్ జి టి లు ఉండాలన్నారు. సి పి ఎస్ మరియు జిపిఎస్ లను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

రాష్ట్ర కౌన్సిలర్ షేక్ సలీం మాట్లాడుతూ 12వ పే రివిజన్ కమీషన్ నియమించి ఐ ఆర్ ప్రకటించాలన్నారు. పెండింగులో ఉన్న మూడు కరువు భత్యములను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన అన్ని రకాల ఆర్థిక బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. సీనియర్ నాయకులు షేక్ జానీ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదించిన తొమ్మిది రకాల పాఠశాలల విధానాన్ని రద్దు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పి గంగరాజు, తాళ్లపూడి ప్రధాన కార్యదర్శి యాదం శంకరం, తాళ్లపూడి శాఖ మహిళా అధ్యక్షురాలు కనక దుర్గ, కొవ్వూరు రూరల్ కార్యదర్శి విష్ణు, జిల్లా ఉపాధ్యక్షులు గంగరాజు, జిల్లా కార్యదర్శులు అనితా జ్యోతి, రాజ శేఖర్, వివిధ మండలాల నాయకులు గెల్లా రాజారత్నం, కారింకి శ్రీను, వెంకటరావు, మూర్తి, ఐ సత్యనారాయణ ఉన్నారు.

# విజయవంతంగా వైద్య శిబిరం

**ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ బాబురావు**



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలం లోని,బోయిల కింతాడ గ్రామం లో అనిల్ నీరుకొండ ఆసుపత్రి తగరపు వలస వారి సౌజన్యంతో మాడుగుల మండలం కస్పా జగన్నాథపురం గ్రామ శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వ్యవస్థాపకులు,అనకాపల్లి జిల్లా విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షులు, భానోదయ గ్రామీణాభివృద్ధి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రాపేటి రామ కొండారావు మాస్టర్ ప్రోత్సాహంతో చోడవరం చక్కెర కర్మాగార చెరుకు అభివృద్ధి మండలి మాజీ డైరెక్టర్(సి డి సి) అన్నం రామునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారి సమక్షంలో దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ బూరె బాబురావు ముఖ్య అతిధులుగా విచ్చేసి ఉచిత మెగా వైద్య శిభిరం ప్రారంభించి రోగులకు పలు వైద్య సేవలు అందించి వారికి అనిల్ నీరు కొండ ఆసుపత్రి యాజమాన్యం వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ వైద్య శిభిరంలో 116 మందికి సాధారణ రోగులు హాజరై పలువైద్య సేవలు పొంది 26 మంది పలు అవసరమైన వివిధ ఉచిత శాస్త్ర చికిత్సలుకు ఆసుపత్రికు సిపార్స్ చేయడమైనది అని, ఈ కార్యక్రమంలో చోడవరం చక్కెర కర్మాగార చెరుకు అభివృద్ధి మండలి డైరెక్టర్ అన్నం రాము,దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాము,గ్రామ మాజీ ఉప సర్పంచ్ కోమార బాబురావు, గ్రామ పాలసంఘ మాజీ అధ్యక్షులు అన్నం సాంబమూర్తి,వైద్య శిభిరంలో పలు విభాగ డాక్టర్లు స్త్రీవైద్య నిపుణులు శ్రీమతి శ్రావ్య,ఏముకుల వైద్య నిపుణులు తేజ్ నారాయణ,సాధారణ వైద్య నిపుణులు కీర్తి, కళ్ళు వైద్య నిపుణులు అనూషా, చెవిముక్కుగొంతు వైద్య నిపుణులు శ్రీమతి వర్ష, ఆసుపత్రి వైద్య శిభిర సమన్వయ కర్త శ్రీమతి ఈశ్వరి, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెక్టోరల్ మరియు అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులకు దరఖాస్తులు

**ఈనెల 19 లోపు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలి**
**అదనపు పథక సమన్వయకర్త ఆర్. జయప్రకాష్**



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ బ్యూరో):-** అదనపు సమన్వయకర్త, సమగ్ర శిక్ష కార్యాలయం, అనకాపల్లి కార్యాలయంలో సెక్టోరల్ మరియు అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులలో ఫారిన్ సర్వీస్ లో మరియు డిప్యుటేషన్ పై పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు అదనపు పథక సమన్వయకర్త ఆర్. జయప్రకాష్ తెలియజేసారు. సోమవారం ఒక ప్రకటన విడుదలచేస్తూ అదనపు సమన్వయకర్త, సమగ్ర శిక్ష కార్యాలయం, అనకాపల్లి కార్యాలయంలో అయిదు సెక్టోరల్ మరియు అసిస్టెంట్ సెక్టోరల్ పోస్టులలో (కమ్యూనిటీ మెబలైజింగ్ ఆఫీసరు,అకడమిక్ మోనటరింగు అధికారి, బాలికల అభివృద్ధి అదికారి, అసిస్టెంటు ప్రోగ్రాం అధికారి, అసిస్టెంటు జిసిడిఒ)ఫారిన్ సర్వీస్ లో మరియు డిప్యుటేషన్ పై పనిచేయుటకు గాను 55 సంవత్సరములు దాటని ఆసక్తిగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు తేది. 12.05.2025 నుండి 19.05.2025 సాయంత్రం 05.00 వరకు ఈ కార్యాలయములో స్వీకరించబడునని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరములు మరియు దరఖాస్తు నమూన apssakp.com మరియు అదనపు సమన్వయకర్త, సమగ్ర శిక్ష కార్యాలయం, అనకాపల్లి కార్యాలయం లో సంప్రదించాలని తెలిపారు. దరఖాస్తులను సంబందిత అధికారి సంబంధిత మండల విద్యాశాఖాధికారి లేదా ప్రధానోపాధ్యాయుల (ఎం ఈ ఓ/హెచ్ఎం) ద్వారా కార్యాలయానికి గడువు తేదిలోగా అందజేయాలని అదనపు సమన్వయకర్త తెలియజేసారు.

# విశాఖ సమాచారమ్ "ఎఫెక్ట్"

**ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించిన అధికారులు**



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** గత వారం విశాఖ సమాచారమ్ దినపత్రిక లో వచ్చిన ఎల్. బి. పి అగ్రహారం లో "ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు" అనే కథనానికి ఎట్టకేలకు విద్యుత్ అధికారులు స్పందించారు.

వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లు తో ప్రమాదం పొంచి ఉందని గ్రహించిన విద్యుత్ శాఖ ఏడి ఆదేశాలు మేరకు మండల విద్యుత్ ఏఈ తన సిబ్బంది తో వచ్చి ఎల్. బి. పి అగ్రహారం లో వాటర్ ట్యాంక్ ఎదురుగా కాలువ గట్టు పైన క్రింద కు వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లను, స్తంభాలను సరిచేసి సమస్య ను పరిష్కరించారు. ప్రమాదకరంగా ఉన్న విధ్యుత్ వైర్ల సమస్య ను అధికారులు దృష్టి కి తీసుకువెళ్లి పరిష్కరానికి కృషి చేసిన విశాఖ సమాచారమ్ దినపత్రిక విలేకరి కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## శాంతిని బోధించిన మహనీయుడు బుద్ధుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అహింస పరమో ధర్మః అని బోధించిన మహనీయుడు గౌతమ బుద్ధుడు అని మాజీ మున్సిపల్ చైర్మన్ విల్లూరి పైడారావు అన్నారు. గౌతమ బుద్ధుని జయంతి సందర్భంగా స్థానిక నెహ్రూ జంక్షన్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద బుద్ధుడి చిత్రపటానికి పైడారావు పూలమాలవేసి నివాళులర్పించారు. గౌతమ బుద్ధుని స్ఫూర్తితో మండలంలోని శంకరం గ్రామం వద్ద పచ్చని పొలాల మధ్య బౌద్ధారామాన్ని బౌద్ధ మతస్తులు నిర్మించారన్నారు. ఈ బౌద్ధ స్తూపం రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. బుద్ధ భగవానుని శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో దూలం బుసిరాజు అబ్దుల్ కలాం సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆళ్ల ప్రవీణ్ కుమార్ మాజీ కౌన్సిలర్ బొడ్డేడ అప్పారావు, కాండ్రేగుల సర్వేశ్వరరావు, బొబ్బిలి గోవిందా, బల్లా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## నాగుపామును పట్టుకున్న స్నేక్ క్యాచర్



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎలుకను మింగేసి కదలలేని స్థితిలో గోతిలో పడి ఉన్న నాగుపామును స్నేక్ క్యాచర్ కృష్ణ సోమవారం చాకచక్యంగా పట్టుకున్నారు. మార్నింగ్ వాక్కు వచ్చిన గొరస బ్రహ్మేంద్ర పామును చూసి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు స్నేక్ క్యాచర్ కు తెలపగా కృష్ణ అక్కడికి చేరుకొని నిచ్చెన సహాయంతో గోతిలో ఉన్న పామును సంచిలో బంధించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

## ఆశాకార్యకర్త పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** ఎన్టీఆర్ ఆస్పత్రికి గర్భిణీ డెలివరీకి తీసుకువచ్చిన కసింకోట మండలం మూలపేట ఆశా కార్యకర్త సిహెచ్ మాధవి పై రాత్రి ఆసుపత్రిలో "మేటి అసిస్టెంట్" సరళ మిశ్రా అకారణంగా దాడి చేయడానికి నిరసనగా సోమవారం ఎన్టీఆర్ వైద్యాలయం దగ్గర ఆశలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఆశాలకు భద్రత కల్పించాలని, ఆశా కార్యకర్తపై కుట్టి దుర్భాషలాడిన సరళ మిశ్రాపై చర్య తీసుకోవాలని, ఆశలకు ఎన్టీఆర్ ఆసుపత్రి వద్ద కనీస వసతులు కల్పించాలని పెద్ద పెట్టిన నినదించారు. ఈ సందర్భంగా ఏ. పి ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకులు ఎల్.శాంతి, ఇ.పార్వతి, వ కె.వరలక్ష్మి, బి రామలక్ష్మి లు మాట్లాడుతూ రేయింబవళ్లు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు కనీసం గౌరవం లేదని, ఎంతో కష్టపడి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి తీసుకొని వచ్చిన పేషెంట్లు వద్ద కనీస వసతులు లేకపోయినా సర్దుకుపోతున్నామని, అకారణంగానే ఆశాలపై దుర్భాషలాటం, దాడులు చేయటం ఇటీవల కాలంలో పెరిగిపోయిందని ఇటువంటి చర్యలు సరైనది కాదని, వైద్యాధికారులు ఆశాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో ఒకరికొకరు సహకరించుకునే పని వాతావరణాన్ని కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

అనంతరం ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీనివాసరావు కలుగజేసుకొని జరిగిన విషయం పై విచారణ జరిపి ఆశాలపై చేయి చేసుకున్న సరళ మిశ్రా తో ఆశాలకు క్షమా పణ చెప్పించారు. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆశలు ఆందోళన నిర్మించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వి వి శ్రీనివాసరావు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సూర్య కళ ,లక్ష్మి, రమణమ్మ, పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నమాచార్యుని జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** పద కవిత పితా మహుడు వాగ్గేయ కారులు అయిన శ్రీ తాళ్ళ పాక అన్నమాచార్యులు వారి 617 జయంతి సందర్భంగా మల్కాపురం చెందిన శ్రీ వాసుదేవ అన్నమయ్య సంకీర్తన సంస్థానం ఆధ్వర్యంలో అన్నమయ్య జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉదయం అన్నమాచార్యుల వారి విగ్రహానికి పూజ ఆరాధన కార్యక్రమం నిర్వహించి తదు పరి పుర వీధులలో సప్తగిరి సంకీర్తనలు ఆలపిస్తూ చిన్నారులు కోలాటం తో శ్రీ అన్నమాచార్యులు వారికి వైభవంగా ఉత్సవ ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. అలాగే అనకాపల్లిలో అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని బృందం సభ్యులు అన్నమాచార్యుని విగ్రహానికి పట్టు వస్త్రాలు అలంకరించి పూలమాలలతో అన్నమయ్యకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని సంస్థ వ్యవస్థాపకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి మాట్లాడుతూ అన్నమయ్య జయంతి వేడుకలు మూడు రోజులపాటు నిర్వహించాలని సంకల్పించమన్నారు. అందులో భాగంగా సోమవారం తమ సంస్థ అనుబంధ సంస్థలు శ్రీవాసుదేవ అన్నమయ్య సంకీర్తన సంస్థానం ఆధ్వర్యంలో చిన్నారులుచే పురవీధులలో అన్నమాచార్యులు ఊరేగింపు, మంగళవారం స్థానిక అన్నమాచార్య వాగ్దేయ వరదాయిని బృందంచే దేవుని గుమ్మం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పెద్ద ఎత్తున అన్నమాచార్యుని జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు చక్రవర్తి తెలిపారు.

## పిడుగు పడి ఆవు మృతి



**కొయ్యూరు, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని కొండగోకిరిలో చేను పాక వద్ద సోమవారం మద్యాహ్నం పిడుగు పడి రూ.70 వేలు విలువ చేసే ఆవు మృత్యవాత పడింది.దీంతో ఏఎల్ పురం గ్రామానికి చెందిన రైతు లాలం సత్యంమూర్తి కన్నీరు మున్నీరై విలపిస్తన్నారు.దీంతో అధికారులు స్పందించి రైతుకు న్యాయం చేయాలని ఈ ప్రాంతంవాసులు కోరుచున్నారు.

## అయ్యన్న క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం



**నాతవరం, (విశాఖ సమాచారమ్):-** మండల కేంద్రమైన నాతవరం లో శ్రీశ్రీశ్రీ కోటమ్మ తల్లి పండుగ సందర్భంగా విజయ్ & రాజేష్ యూత్ ఆధ్వర్యంలో అయ్యన్న క్రికెట్ లీగ్ ను తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ లో మెత్తం 30 టీంలు పాల్గొంటున్నాయని,క్రికెట్ లో గెలిచిన టీమ్ లకు మొదటి బహుమతి గా రూ. 25,000, రెండవ బహుమతిగా రూ.15000, బెస్ట్ ప్లేయర్ రూ 3000 బహుమతులు ఇస్తున్నామని, క్రికెట్ ఆడే టీమ్ లకు మంచి నీళ్ళు అందుబాటులో ఉండేలాగా టోర్నమెంట్ ఆర్గనైజేషన్ కమీటి సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో నాతవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్,తాండవ డిసి మెంబర్ పారుపల్లి దాసు,మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షుడు శెట్టి సత్యనారాయణ, యర్రా కాశీ,మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు, మండల ఐ.టిడిపి ఇన్ ఛార్జ్ శెట్టి గోపి,మండల తెలుగు యువత అధ్యక్షుడు శెట్టి లోవ,గ్రామ పార్టీ అధ్యక్షుడు పైల సూరిబాబు, ఉపాధ్యక్షుడు అపిరెడ్డి కొండబాబు గ్రామ నాయకులు అంకంరెడ్డి వరహలదోర,జీవిరెడ్డి రాజుబాబు, అంకంరెడ్డి యర్రా పాత్రుడు,శెట్టి నాయుడు,పినిరెడ్డి పండు అంకంరెడ్డి కొండబాబు, అంకంరెడ్డి శివ, చిటికెల రాజుబాబు, చింతకాయల శ్రీను, వివిధ పంచాయతీ యువ నాయకులు పొలుపర్తి సాయి, గొంప చిట్టిబాబు, తానారి దాసు,కశింకోట గోవింద్ , నాతవరం గ్రామ యూత్ సభ్యులు పినిరెడ్డి శ్రీను ,శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

2nd pages11.qxd 5/12/2025 7:40 PM Page 8



# టెస్టులకు విరాట్ కోహ్లీ గుడ్‌బై..

## రిటైర్మెంట్ ప్రకటించిన స్టార్ క్రికెటర్



**ఇంటర్నెట్ డెస్క్:** ఇంగ్లాడ్ పర్యటనకు ముందు క్రికెట్ అభిమానులకు బ్యాడ్ న్యూస్. స్టార్ క్రికెటర్, మాజీ సారథి విరాట్ కోహ్లీ కు ఇన్‌స్టాగ్రామ్‌లో భావోద్వేగభరిత పోస్ట్ పెట్టాడు. తాను కూడా టెస్టుల నుంచి రిటైరవ్వాలనుకుంటున్నట్లు ఇటీవల బీసీసీఐకి చెప్పిన కోహ్లీ.. తాజాగా దీనిపై అధికారిక ప్రకటన చేశాడు.

"14 ఏళ్ల క్రితం తొలిసారిగా టెస్టు క్రికెట్ జెర్సీ ధరించా. ఈ ఫార్మాట్ నన్ను ఇంత దూరం తీసుకెళ్తుందని నేనెప్పుడూ ఊహించలేదు. ఇది నన్ను పరీక్షించింది. తీర్చి దిద్దింది. జీవితానికి సరిపడా పాఠాలు నేర్పించింది. తెల్ల జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగా నా మనసుకు చాలా ప్రత్యేకమైనది. నిశ్శబ్దమైన ఆనందం.. సుదీర్ఘమైన రోజులు.. ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉంటాయి"

"అలాంటి ఈ ఫార్మాట్ నుంచి దూరం జరగడం అంత తేలిక కాదు. కానీ, నా నిర్ణయం సరైనదే అనిపిస్తోంది. ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చా. నేను ఆశించిన దాని కంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో దీన్ని నుంచి వైదొలుగుతున్నా. వెనక్కి తిరిగి నా టెస్టు కెరీర్‌ను చూసుకుంటే నా ముఖంలో చిరునవ్వు కన్పిస్తుంది. ప్రేమతో ఇక సైనింగ్ ఆఫ్.." అని కోహ్లీ తన పోస్టులో రాసుకొచ్చాడు.

కాగా.. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ, కోహ్లీ ఒకేసారి పొట్టి క్రికెట్‌కు టాటా చెప్పారు. ఈ క్రమంలోనే కొద్ది రోజుల క్రితం రోహిత్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అభిమానులకు షాకిచ్చాడు. అతడు వైదొలగడంతో ఇంగ్లాండ్ పర్యటనకు కోహ్లీ అత్యంత కీలకమవుతాడని అంతా భావించారు. అంతలోనే తాను కూడా రిటైర్ అవ్వాలనుకుంటున్నానని విరాట్ బీసీసీఐకి సమాచారమిచ్చాడు. దీంతో అతడికి సర్దిచెప్పేందుకు బోర్డు ప్రయత్నించింది. కానీ, కోహ్లీ మాత్రం తన టెస్టు కెరీర్‌ను ముగించేందుకే సుముఖత చూపించాడు.

2011 మధ్యలో టెస్టు క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కోహ్లీ.. ఇప్పటివరకు 123 టెస్టులు ఆడి 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఈ ఫార్మాట్‌లో విరాట్ వ్యక్తిగత అత్యధిక స్కోరు 254 పరుగులు. టెస్టుల్లో ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడిన విరాట్.. పదివేల పరుగులు మైలురాయికి కొద్ది దూరంలోనే నిలిచి.. ఈ ఫార్మాట్‌ను వైదొలిగాడు.

# నిత్య ప్రజా సేవకుడు పల్లా : గండి బాబ్జి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** అధికారంలో ఉన్న లేకపోయినా ప్రజలతో నిత్యం మమేకమయ్యే నాయకుడు పల్లా శ్రీనివాసరావు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో గండి బాబ్జి అధ్యక్షతన జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక మెజారిటీతో పల్లా శ్రీనివాసరావు గెలిచారు. పల్లా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గా సేవాలందిస్తున్నారు.

పల్లా శ్రీనివాసరావు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ

ప్రజలు దయతో నాకు మేయర్ గా అవకాశం వచ్చింది.పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నాము అని అన్నారు.

100 సంవత్సరాలు టీడీపీ కి సేవ చేసే అవకాశం పల్లా శ్రీనివాస్ కు ఇవ్వాలని భగవంతుడుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు చోడే పట్టబి రామ్, తోట రత్నం, ఉత్తరాంధ్ర జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నక్క కనకరాజు, కార్పొరేటర్లు గోలాగాని వీరరావు, బల్ల శ్రీను, గల్లా చిన్న, జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంత లక్ష్మి, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఈతల పాక సుజాత, బీసీ సెల్ చైర్మన్ తమ్మిన విజయ్ కుమార్, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సందర్భంగా బాబ్జి మేయర్ పీలా శ్రీనివాసరావు పట్టాభి కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి పల్లా శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమెరికా-చైనా మధ్య కుదిరిన ట్రేడ్ డీల్




**ఇంటర్నెట్ డెస్క్:** ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య వివాదాన్ని తగ్గించే లక్ష్యంతో అమెరికా-చైనా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా ముగిసినట్లు తెలుస్తోంది. వాణిజ్య యుద్ధంలో నష్టాన్ని తగ్గించే దిశగా ట్రేడ్ డీల్ కు ఇరుదేశాలు సుముఖత చూపించినట్లు సమాచారం. చైనాతో చర్చల్లో గణనీయమైన పురోగతి కన్పించిందని అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ తాజాగా ప్రకటించారు.

వాణిజ్య యుద్ధ ఆందోళనల వేళ ఇరుదేశాల మధ్య స్విట్జర్లాండ్ వేదికగా రెండు రోజుల పాటు చర్చలు జరిగాయి. స్కాట్ బెసెంట్, అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్.. చైనా ప్రతినిధులతో సమావేశమయ్యారు. దీనిపై బెసెంట్ మాట్లాడుతూ.. చర్చలు ఫలప్రదంగా జరిగాయని తెలిపారు. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు పూర్తి అవగాహన ఉందన్నారు. ఇరుదేశాలు పరస్పరం విధించుకున్న టారిఫ్‌లు భారీ స్థాయిలోనే ఉన్నాయని, వాటిని తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయితే, సుంకాల తగ్గింపునకు అంగీకరించారా లేదా? అన్న వివరాలను ఆయన వెల్లడించలేదు. అనంతరం గ్రీర్ స్పందిస్తూ.. ఇరుదేశాల మధ్య 1.2 ట్రిలియన్ డాలర్ల వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు ఇరువైపులా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు.

**గుడ్ మీటింగ్: ట్రంప్**

అటు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా దీనిపై ట్రూత్ వేదికగా పోస్ట్ చేశారు. "చైనాతో మంచి భేటీ జరిగింది. చాలా విషయాలు చర్చకు వచ్చాయి. కొన్నింటిపై ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది. రెండు దేశాలకు ప్రయోజనకర నిర్ణయాలు తీసుకోవాలనే మేం కోరుకుంటున్నాం. మంచి పురోగతి లభించింది" అని ఆయన రాసుకొచ్చారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో చైనాపై సుంకాలను 145 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 125 శాతం సుంకాలు విధించింది. ఇలా అధిక టారిఫ్‌లు విధించుకోవడం అంటే ఈ దేశాలు ఒకదానికొకటి ఉత్పత్తులను బహిష్కరించుకోవడం కిందే లెక్క. గత ఏడాది ఈ రెండు దేశాల మధ్య వాణిజ్యం 660 బిలియన్ డాలర్లకు చేరుకుంది. తాజా చర్చల ప్రారంభానికి ముందే, చైనాపై అమెరికా సుంకాలు తగ్గించవచ్చని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు. 80 శాతం సుంకాల విధింపు సరైనదిగా భావిస్తున్నామని తెలిపారు. ఇదిలాఉండగా.. భారత్ సహా ఇతర దేశాలతోనూ త్వరలో వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని శ్వేతసౌధం ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెత్ వెల్లడించారు.

# పంచాయతీరాజ్ నూతన అతిథిగృహాన్ని ప్రారంభించిన సభాపతి అయ్యన్న దంపతులు



**నర్సీపట్నం టౌన్, (విశాఖ సమాచారమ్):-** నర్సీపట్నం మండల పరిషత్ కార్యాలయం సమీపంలో పంచాయతీరాజ్ నిధులతో నిర్మించిన నూతన అతిథి గృహాన్ని రాష్ట్ర శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతితో కలిసి శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సీపట్నం కు వచ్చే జిల్లా స్థాయి అధికారులకు సరైన వసతి సౌకర్యం లేకపోవడం వల్ల తమ పనులు మధ్యలోనే ఆపివేసి వెళ్ళిపోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా తాను 2017 ఏప్రిల్‌లో రోడ్లు-భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ.2 కోట్ల నిధులతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశానని స్పీకర్ గుర్తు చేశారు. తెదేపా ప్రభుత్వ హయాంలోనే రూ.1 కోటి వ్యయంతో భవన నిర్మాణం పూర్తయ్యిందని, విద్యుత్ మరియు ఫర్నీచర్ వంటి అవశేష పనులను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యవహించిన కారణంగా భవనం ఐదేళ్ల పాటు వినియోగం లేకుండా ఉండిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత, తాను అధికారులతో సమావేశమై ఈ భవనాన్ని పూర్తి స్థాయిలో అతిథి గృహంగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించానని తెలిపారు. దీంతో యుద్ధ ప్రాతిపదికన మరో రూ.45 లక్షలతో పూర్తిస్థాయి సౌకర్యాలతో రెండు గదులు నిర్మించామని వివరించారు. అదనంగా సమావేశ మందిరం (మీటింగ్ హాల్) నిర్మాణానికి మరో రూ.45 లక్షల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో ఈ భవనాన్ని స్పీకర్ క్యాంప్ కార్యాలయంగా కూడా వినియోగించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చింతకాయల రాజేష్, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వెలమ సంఘం డైరెక్టర్ సూర్యచంద్ర, నాలుగు మండలాల నాయకులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మృణాల్ ఠాకూర్‌తో పెళ్లి వార్తలు.. స్పందించిన సుమంత్



**హైదరాబాద్:** నటుడు సుమంత్ , నటి మృణాల్ ఠాకూర్ వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారంటూ ఇటీవల జోరుగా ప్రచారం జరిగింది. వీరిద్దరూ కలిసి దిగిన ఓ ఫొటో కూడా నెట్టింట వైరల్‌గా మారింది. వీటిపై తాజాగా సుమంత్ స్పష్టతనిచ్చారు. తన తదుపరి చిత్రం 'అనగనగా' ప్రమోషన్స్‌లో భాగంగా పెళ్లి వార్తలపై స్పందించారు. ఆయా వార్తల్లో నిజం లేదని పేర్కొన్నారు.

సోషల్‌మీడియాను తాను పెద్దగా ఉపయోగించనని.. అందుకే ఈ వార్తలు తన దృష్టికి రాలేదని సుమంత్ తెలిపారు. నెట్టింట వైరల్‌గా మారిన ఫొటో తాము 'సీతారామం' ప్రమోషన్స్ సమయంలో తీసుకున్నామని వివరించారు. మరో ఇంటర్వ్యూలో ఆయన పెళ్లిపై మాట్లాడుతూ.. వైవాహిక బంధంలోకి మరోసారి అడుగుపెట్టే ఉద్దేశం లేదన్నారు.

సుమంత్‌కు గతంలోనే వివాహం జరిగిన విషయం తెలిసిందే. నటి కీర్తి రెడ్డిని పెళ్లి చేసుకున్నారు. కొంతకాలానికే వీరిద్దరూ విడిపోయారు. సుమంత్ హీరోగా నటించిన తాజా చిత్రమే 'అనగనగా'. 'ఈటీవీ విన్' ఒరిజినల్ మూవీగా ఇది విడుదల కానుంది. కాజల్ చౌదరి హీరోయిన్. సన్నీ కుమార్ దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సుమంత్ ఉపాధ్యాయుడిగా నటించారు. నేటి విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తి చూపడంతోపాటు చిన్నారులకు ఏ విధంగా పాఠాలు బోధిస్తే త్వరగా అర్థమవుతుందో చెప్పే ప్రయత్నం చేసినట్టు కొన్ని రోజుల క్రితం విడుదలైన టీజర్ చూస్తే అర్థమవుతోంది. మార్కుల కోసం పిల్లలపై ఒత్తిడి పెంచకూడదని.. కాన్సెప్ట్ నేర్చుకుంటే చాలు మార్కులు వాటంతటవే వస్తాయనేది ఆ ఉపాధ్యాయుడి నమ్మకం. మరి, ఆయన ప్రయత్నం ఫలించిందా? వీరి కుమారుడు ఎన్ని మార్కులు సంపాదించాడు? తదితర అంశాలతో ఈ సినిమా రూపొందింది.

# రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**వి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** మాడుగుల మోదకొండమ్మ జాతర మహోత్సవ సందర్భంగా మాడుగులలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీని ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు. సోమవారం మాడుగుల స్థానిక హై స్కూల్ ఆట స్థలంలో ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయ చైర్మన్ పుప్పాల అప్పలరాజు తో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కలసి క్రికెట్ ఆడారు. బండారు సత్యనారాయణమూర్తి బ్యాటింగ్ చేసి ఈ టోర్నీని ప్రారంభించారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులు మాట్లాడుతూ మాడుగుల మోదకొండమ్మ ఆలయ కమిటీ మొదటి బహుమతిని 1 లక్ష 25 వేల రూపాయలును అందిస్తుందని, రెండవ బహుమతిగా 80 వేల రూపాయలు గత కొద్ది కాలం క్రితం మరణించిన కొట్యాడ రాజా జ్ఞాపకార్థం ఆయన స్నేహితులు అందిస్తున్నట్లు ప్రకటన తెలియజేశారు. రాష్ట్రస్థాయిలో వివిధ జట్ల మధ్య మే 12వ తేదీ నుండి జూన్ 2వ తేదీ వరకు క్రికెట్ కొనసాగుతుందని, జూన్ 3వ తేదీన బహుమతి ప్రధానం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మోదకొండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, సర్పంచ్ ఎడ్ల కళావతి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు అద్దిపల్లి జగ్గారావు, జనసేన నాయకుడు రొబ్బ మహేష్, కోడా మహేష్, పాఠశాల కమిటీ చైర్మన్ జొన్నపల్లి రమేష్, వద్దే రాజ్ కుమార్, ఢిల్లీ నానాజీ, క్రికెట్ టీంలు, మాడుగుల యువకులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఆపరేషన్ సిందూర్'పై అమితాబ్ బచ్చన్ ఎమోషనల్ పోస్టు

పహల్గాం ఉగ్రదాడి, 'ఆపరేషన్ సిందూర్'పై బాలీవుడ్ ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ తాజాగా స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు.

పహల్గాం ఉగ్రదాడి ఘటన అందరినీ కలచివేసింది. ఆ హృదయవిదారక ఘటనపై ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ తాజాగా ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. కళ్ల ముందే భర్తను పోగొట్టుకున్న నవ వధువు శోకాన్ని ఉద్దేశిస్తూ తన తండ్రి రాసిన పద్యంలోని ఓ లైన్‌ని ప్రస్తావించారు.

"భార్యతో కలిసి విహారయాత్రకు వెళ్లిన భర్తను ఉగ్రమూక కాల్చి చంపింది. భర్తను చంపొద్దంటూ భార్య ఏడుస్తూ ఎంతగా వేడుకున్నా ఆ ఉన్మాది వినలేదు. ఆమె నుదుట సిందూరం లేకుండా చేశాడు. కళ్ల ముందే భర్త చనిపోవడాన్ని తట్టుకోలేని ఆమె 'నన్ను కూడా చంపేయ్' అంటూ మోకరిల్లింది. అప్పుడు ఆ రాక్షసుడు.. 'నిన్ను చంపను. వెళ్లి ... చెప్పుకో" అంటూ పొగరు చూపించాడు"

"కుమార్తెలాంటి ఆమె మానసిక స్థితి చూస్తే.. "ఆమె వద్ద చితాభస్మం ఉన్నా సిందూరం ఎక్కడని ప్రపంచం అడుగుతుంది" అని నాన్న రాసిన పద్యంలోని లైన్ గుర్తొచ్చింది. 'అందుకే నేను సిందూరం ఇస్తున్నా.. ఆపరేషన్ సిందూర్' అని తాజాగా ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యను ప్రస్తావించారు. జైహింద్. భారత సైన్యమా.. నువ్వు ఎప్పటికీ వెనకడుగు వేయవు. నీ ప్రయాణం ఎప్పటికీ ఆగదు" అని పేర్కొన్నారు. అమితాబ్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారనే సంగతి తెలిసిందే. సినిమాలతోపాటు సామాజిక అంశాలపైనా తనదైన శైలిలో స్పందిస్తుంటారు. అయితే, పహల్గాం దాడి నుంచి ఆయన 'ఎక్స్'లో కేవలం పోస్టు సంఖ్యనే (అమితాబ్ తన ప్రతి పోస్టుకు సీరియల్ నెంబరు ఉంటుంది) ప్రస్తావించారు. దాదాపు 20 రోజులు అలా చేయడంతో ఏమైందోనని అటు అభిమానులు, ఇటు నెటిజన్లు సందేహం వ్యక్తం చేశారు. ఆ ఘటనపై అమితాబ్ ఎంతగా కలత చెందారో తాజా పోస్టు నిదర్శనం.

# తారక రామారావు-వై.వి.ఎస్.చౌదరి సినిమా ఆరంభం





నందమూరి హరికృష్ణ మనవడు, జానకిరామ్ కుమారుడు.. తారక రామారావు హీరోగా వై.వి.ఎస్.చౌదరిఓ సినిమా రూపొందిస్తోన్న విషయం తెలిసిందే. 'న్యూ టాలెంట్ రోర్స్' పతాకంపై వై.వి.ఎస్.చౌదరి సతీమణి గీత నిర్మిస్తున్నారు. నేడు ఈ సినిమా పూజా కార్యక్రమం జరిగింది. ఎన్టీఆర్ కుటుంబసభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# బంగారం కొనేందుకు ఇప్పుడే అనుకూలం



**ముంబై:** బంగారం ధరలు భారీగా పడిపోయాయి. రెండ్రోజుల క్రితం వరకు పరుగులు పెట్టిన పసిడి ధరలు శాంతించాయి. నేడు తులం గోల్డ్ ధరపై రూ. 1800 తగ్గింది. తగ్గని ధరలు కొ న ం గో ల ం దా ం ు ల క ు ఊరటకలిగిస్తున్నాయి. వెండి ధరలు కూడా భారీగా తగ్గుముఖం పట్టాయి. నేడు కిలో వెండిపై రూ. 2000 తగ్గింది. హ్యెదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9, 688, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.8,880 వద్ద ట్రేడ్ అవుతోంది.

హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1650 తగ్గడంతో రూ. 88,800 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1800 తగ్గడంతో రూ. 96,880 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇదే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 88,950గా ఉంది.

24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 97,030 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా దిగొచ్చాయి. నేడు కిలో వెండిపై రూ. 2000 తగ్గింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,09,000 వద్ద ట్రేడ్ అవుతోంది. ఢిల్లీలో కిలో సిల్వర్ ధర రూ. 1100 తగ్గడంతో రూ. 97,900 వద్ద అమ్ముడవుతోంది.

# కల్లుకు ప్రపంచ సుందరీమణుల ఫిదా



**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):-** హైదరాబాద్ లో అందాలపోటీలు ప్రారంభమైన నేపథ్యంలో ఆసక్తికరమైన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రపంచ అందగత్తెలు.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన నీరా తాగారు. తెలంగాణలో సహజంగా దొరికే నీరాకల్లును.. మిస్ వరల్డ్ పోటీదారులు సేవించారు. మేకప్ వేసుకునే ఈ నీరా కల్లు సేవించి... చాలా ఎంజాయ్ చేశారు. తెలంగాణ నీరా చాలా అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com